



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి వికారాబాద్ మేడ్చల్

బుధవారం19 నవంబర్ 2025 ; పేజీలు 13




## మత్తు పదార్థాలతో జీవితాన్ని చిత్తు చేసుకోరాదు

● మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ● జిల్లా కలెక్టర్ ప్రతీక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 18)ః మత్తు పదార్థాల నిర్మూలనకై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకొని సమాజానికి తోడ్పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మత్తుపదార్థాల బారిన పడి జీవితాన్ని నాశనం చేసుకోరా దని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు.మంగళవారం అనంత గిరిపల్లి తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రేసిడెన్షియల్ (బాలుర) పాఠశాల మరియు కళాశాల నందు శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల దుర్వినియోగం పై అవగాహన (నషా ముక్త్ భారత్ ) కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మత్తు పదార్థాలు సేవించరాదని, పిల్లలు పెద్దలు ఈ విషయంలో బాధ్యతగా ఉండాలని, ఆయన పేర్కొన్నారు.

మిగతా 3లో

# విజ్ఞాన వికాసం..!

▶▶ పుస్తక పఠనంతో అపార జ్ఞానం ▶▶ మోడల్ డిజిటల్ లైబ్రరీలకు తొలివిడతగా ఐదు మండలాలు ఎంపిక ▶▶ రూ 9.71 కోట్లతో గ్రంథాలయాలకు నూతన భవనాలు

కొత్తగా నిర్మిస్తున్న లైబ్రరీలు ఇవే..

| మండలం | రూ. కోట్లలో |
|---|---|
| చేవెళ్ల | 1.80 |
| కొందుర్గు | 1.20 |
| వనస్థలిపురం | 1.95 |
| మొయినాబాద్ | 2.15 |
| మాడ్గుల | 2 కోట్లు |
| కొత్తూరు | 75 లక్షలు |
| షాబాద్ | 86 లక్షలు |





ఇటీవల అందుబాటులోకి వచ్చిన కొత్తూరు నూతన గ్రంథాలయం

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : జిల్లాలో గ్రంథాలయ వ్యవస్థకు ప్రభుత్వం సరికొత్త శోభను తీసుకొస్తోంది. ఆధునాతన సౌకర్యాలతో విజ్ఞాన బాండాగారాలను తీర్చిదిద్దుతోంది. మరుగున పడిన, శిథిలావస్థకు చేరిన లైబ్రరీలను పునరుద్ధరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తుంది. జిల్లాలో ఒక జిల్లా గ్రంథాలయంతో పాటు 24 శాఖ గ్రంథాలయాలు, 7 గ్రామీణ లైబ్రరీలు ఉన్నాయి. ఇంకా జిల్లాలో మండలానికి ఒకటి డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇప్పటికే రూ. 9.71 కోట్లతో గ్రంథాలయాలకు నూతన భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది. డిజిటల్ లైబ్రరీలను ఏర్పాటు చేస్తుంది. తొలి విడతలో పైలెట్ ప్రాజెక్టు కింద ఐదు మోడల్ డిజిటల్ గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తోంది. బడంగ్‌పేట్, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, చేవెళ్ల, ఆమనగల్లు గ్రంథాలయాలను మోడల్ గ్రంథాలయాలుగా రూపుదిద్దుకోనున్నాయి.

2 లో

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలతో ముందుకు సాగాలి

◆ ఎంపీ ఈటల రాజేందర్ ◆ దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఉక్కు మనిషికి ఘన నివాళి ◆ మల్కాజిగిరిలో పాదయాత్ర ◆ భారీగా పాల్గొన్న విద్యార్థులు, యువత

3 లో




## నెరవేరుతున్న పేదల సొంతింటి కల

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 18): పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం

2లో

# పత్తి రైతుల ఆందోళన....

● కొనుగోలు కేంద్రాలు మూసి వేయడంతో బోసిపోయిన పత్తి మిల్లులు ● నేటి వరకు సీసీఐ ద్వార పెద్దేముల్ మండలంలో 8,214 క్వింటాళ్ల పత్తి కొనుగోలు ● సీసీఐ కొనుగోలు కేంద్రాలు మూసి వేయడంతో దళారులను ఆశ్రయిస్తున్న పత్తి రైతులు ● తుకాల పేరుతో రైతులను దళారులు నిలువుగా దోపిడి ● తేమ పేరుతో రూ.6500 నుండి రూ.7వేల వరకు దళారుల విక్రయాలు ● జాడ లేని తునికల అధికారులు

3 లో


నేటిటి సీసీఐ ప్రారంభం కాక కళ తప్పిన మంగళం జిన్నింగ్ మిల్

పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః


పెద్దేముల్ మండలంలో పత్తి లేక కళ తప్పిన సుమిత్ర కాలన్ మిల్

## భవాని శంకర పోచమ్మ ఆలయంలో వైభవంగా కార్తీక మాస శివరాత్రి ఉత్సవాలు

ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : సైదాబాద్ శంకేశ్వర్ బజార్‌లో ప్రసిద్ధిగా ఉన్న శ్రీ భవాని శంకర పోచమ్మ ఆలయంలో కార్తీక మాసం మాస శివరాత్రి సందర్భంగా భక్తి శ్రద్దల నడుమ ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నికేత్ ఆధ్వర్యంలో ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది.ప్రాతఃకాలం శివలింగంపై రుద్రాభిషేకంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య రుద్ర హోమాన్ని నిర్వహించగా, హోమగుండం చుట్టూ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని హోత్రసుగంధాలతో ఆధ్యాత్మిక వాతావరణం మరింత బలపడింది.కార్యక్రమంలో ప్రధానాకర్షణగా లక్ష బిల్వార్చన ప్రత్యేక వైభవంగా జరిగింది. భక్తులు కుటుంబసమేతంగా విచ్చేసి బిల్వపత్రాలు సమర్పిస్తూ శివకృప పొందాలని ప్రార్థనలు చేశారు. ఆలయ పరిసరాలు హరహర మహాదేవ శబ్దాలతో మారుమోగాయి.అయితే, కార్తీక మాస పవిత్రతను పురస్కరించుకుని నిర్వహించిన ఈ ప్రత్యేకోత్సవాలకు స్థానిక భక్తులు మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కూడా గణనీయ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

# విజ్ఞాన వికాసం..!



డిజిటల్ లైబ్రరీ

**మొదటిపేజీ తరువాయి...** రూ.9.71 కోట్లతో నూతన భవనాలు..

జిల్లాలో 24 శాఖ గ్రంథాలయాలు ఉండగా, 7 గ్రామీణ గ్రంథాలయాలు ఉన్నాయి. 24 మంది గ్రంథ పాలకులకు గాను ప్రస్తుతం 16 మంది గ్రంథపాలకులు విధులు నిర్వహిస్తున్నారు. ఇంకా 12 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గ్రంథాలయాల్లో అన్ని రకాల పుస్తకాలు మొత్తం 3.20 లక్షలకు పైగా పుస్తకాలు ఉన్నాయి. రూ.9.71 కోట్లతో నూతన భవనాలను నిర్మిస్తున్నారు. చేవెళ్ల, కొందుర్గు, వనస్థలిపురం, కొత్తూరు, షాబాద్ మండల కేంద్రాల్లో కొత్తగా గ్రంథాలయాల భవనాలు మంజూరయ్యాయి. మాడ్గుల, మొయినాబాద్‌లో కొత్తగా గ్రంథాలయ భవనాలు నిర్మించేందుకు స్థలం సిద్ధం చేశారు. శంకు స్థాపన చేయాల్సి ఉంది. కొందుర్గు, వనస్థలిపురంలో గ్రంథాలయాల నిర్మాణానికి భూమి పూజ పూర్తి చేశారు. కొత్తూరులో కొత్తగా భవన నిర్మాణం పూర్తి కాగా ఇటీవలే ప్రారంభించారు. మాడ్గుల, మొయినాబాద్ మండల కేంద్రాల్లో కొత్తగా గ్రంథాలయాలను నిర్మించేందుకు ఇప్పటికే ప్రభుత్వం నుంచి అమోదం లభించింది. త్వరలో భూమి పూజ చేయనున్నారు. చేవెళ్లలో నిర్మిస్తున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతోన్నాయి.

విజ్ఞాన బండాగారం..

జిల్లా కేంద్ర గ్రంథాలయం, మండల కేంద్రాల్లోని శాఖ గ్రంథాలయాలు, గ్రామీణ గ్రంథాలయాల్లో వార్తా పత్రికలు, వివిధ రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు, చిన్నారులు, వృద్ధులు, మహిళలకు ఉపయోగపడే పుస్తకాలను అందుబాటో ఉంచారు. అలాగే పరిశోధనలకు సమాచారం లభించే రెఫరెన్స్ గ్రంథాలు కూడా గ్రంథాలయాల్లో ఉన్నాయి. తెలుగు, ఇంగ్లీష్, హిందీ, ఉర్దూ భాషల దినపత్రికలు, వివిధ వార పక్ష, మాస పత్రికలు పాఠకులకు అందుబాటులో ఉన్నాయి. ప్రధానంగా చారిత్రక, భౌగోళిక, రాజకీయ, సామాజిక, విజ్ఞాన, వైద్య, ఆరోగ్య, సాంస్కృతిక, సాహిత్య కళా రంగాల వివరాలతో కూడిన పుస్తకాలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఉన్నాయి. తెలంగాణ భారతదేశ, ప్రపంచ చరిత్ర, స్వాతంత్రోద్యమం, ప్రపంచ యుద్ధాలు, సామాజిక, రాజకీయ ఉద్యమాలు, భారత రాజ్యాంగం, ఆర్థిక వ్యవస్థ, దేశ నేతలు, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు, శాస్త్రీయ ఆవిష్కరణలు, క్రీడలు, ప్రాచీన, ఆధునిక సాహిత్యం, రచయితలు, కవులు, కళాకారులు, సాహిత్యకారులు, వైద్యం, ఆరోగ్యం, ఇంగ్లీష్, హిందీ, తెలుగు భాషా నిఘంటువులు, మనోవైజ్ఞాన, వ్యక్తిత్వ వికాసం పెంపొందించే పుస్తకాలు, ఆధ్యాత్మిక పుస్తకాలు, ఇలా అన్ని రకాల అవగాహన కల్పించే పుస్తకాలు ఉన్నాయి.

### భవిష్యత్ తరాలకు ఆధునిక గ్రంథాలయాలు

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూధన్‌రెడ్డి**



సీఎం రేవంత్‌రెడ్డి కృషితో జిల్లాలో భవిష్యత్ తరాలకు ఆధునిక గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తున్నాం. గ్రంథాలయాలకు డిజిటల్ టెక్నాలజీ హంగులు కల్పించడంతో పాటు ఉపాధి కల్పనా కేంద్రాలుగా తీర్చి దిద్దేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆధునిక కాలమాన పరిస్థితులకు అనుగుణంగా గ్రంథాలయాలను తీర్చి దిద్దుతున్నాం. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మెటీరియల్స్‌తో పాటు సౌకర్యాలతో నిరుద్యోగ యువతకు బాసటగా నిలుస్తుంది. అభ్యర్థుల డిమాండ్‌కు అనుగుణంగా కొత్త పుస్తకాలు తెప్పించడమే కాకుండా వారు చదువుకునేలా రీడింగ్ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నాం. గ్రూప్–2, గ్రూప్–3 పరీక్షలకు సిద్ధమైన అభ్యర్థులకు ఇప్పటికే 45 రోజుల పాటు భోజన వసతి కల్పించడం జరిగింది. మొదటి విడతలో జిల్లాలోని బడంగపేట్, షాద్‌నగర్, ఇబ్రహీంపట్నం, ఆమనగల్లు, చేవెళ్ల గ్రంథాలయాలను మోడల్ డిజిటల్ గ్రంథాలయాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నాం. రూ. 9.71 కోట్లతో చేవెళ్ల, కొందుర్గు, వనస్థలిపురం, కొత్తూరు, షాబాద్, మాడ్గుల, మొయినాబాద్‌లోని గ్రంథాలయాలకు కొత్తగా భవనాలు నిర్మిస్తున్నాం. పుస్తక పఠనంతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ప్రతి విద్యార్థి గ్రంథాలయాలను వినియోగించుకోవాలి. సమున్నత సమాజ నిర్మాణానికి గ్రంథాలయాలే చక్కటి మార్గాన్ని నిర్ధేశిస్తాయి.



చేవెళ్లలో నిర్మిస్తున్న ఆధునిక గ్రంథాలయం ఇదే







ఆధునిక లైబ్రరీలో విషయ పరిజ్ఞానాన్ని పొందుతున్న విద్యార్థులు



షాబాద్‌లో కొత్తగా నిర్మించిన గ్రంథాలయ భవనం

# నెరవేరుతున్న పేదల సొంతింటి కల



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 18) పేదల సొంతింటి కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని మూర్తుజపల్లి గ్రామంలో లబ్ధిదారురాలు అనిత నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గృహప్రవేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులు బిల్లుల విషయంలో ఆందోళన చెందవద్దని పునాది వేసినప్పటి నుండి వారి ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని చెప్పారు. ఇలా దశలవారీగా బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. గతంలో మాదిరిగా దళారుల ప్రమేయం లేకుండా అధికారులు పరిశీలించి ఫోటోలు తీసి బిల్లులు వేస్తున్నారని వివరించారు.గ్రామాల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు వివరించారు. బిఆర్ఎస్ పాలనలో ఇండ్ల నిర్మాణాన్ని నిర్వీర్యం చేశారని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదల ఇండ్ల కల సాకారం చేసిందని చెప్పారు. ఇండ్ల నిర్మాణంలో పారదర్శకంగా వ్యవహరించాలని, అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమాలలో ఏఎంసీ చైర్ పర్సన్ గీత నరసింహ, పిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, జగన్, కొండల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, ఖాదర్ పర్వతాలు మానయ్య జగన్ శ్రీశైలం రమేష్ గౌడ్ ఖాదర్ ఖాద్రి అంజన్ రెడ్డి విజయ్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి శ్రీకాంత్ నాజర్ మంగళపల్లి నరసింహ కృష్ణ నాయక్ మైసయ్య, మున్సిపల్ కమిషనర్ శంకర్ గ్రామస్తులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కుల పంపిణీ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): కడ్తాల్ మండల కేంద్రంలోని ఎంబిఎ గార్డెన్‌లో మంగళవారం కడ్తాల్ తలకొండపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాల ద్వారా మంజూరుచేసిన చెక్కులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయా మండలాలకు చెందిన 84 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతులమీదుగా చెక్కులను పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.సభ్య సమాజానికి విఘాతం కలిగించే డ్రగ్స్‌ను నిలువరించి డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తెలంగాణను నిలవడంలో ప్రజలంతా భాగస్వామ్యం కావాలని కోరారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు, నాయకులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గంప వెంకటేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత, మార్కెట్ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి తహసిల్దార్ జయశ్రీ, ఎంపీడీవో సుజాతనాయక్, మాజీ ఎంపిటిసి పాలకూర్ల అద్దాల రాములుగౌడ్, నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రవికాంత్ గౌడ్, అడ్వకేట్ గణేష్ గౌడ్ చందోజి, పర్వతాలు, సుమన్, హీరసింగ్, అశోక్ బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల ఆందోళన...

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః**
పత్తి కొనుగోళ్ల పక్రియ ఊపందుకునే సమయంలో ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను మూసివేయడంతో రైతుల్లో ఆందోళన నెలకోంది.ఈ నెల 17 నుండి పత్తి కొనుగోలు కేంద్రాలను మూసి వేశారు.దీంతో పత్తి కొనుగోల్లు నిలచిపోయాయి. గతంలో ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేయగా దానిని ప్రభుత్వం రైతులకు ఏలాంటి సమాయారం లేకుండా ఎకరాకు ఏడు క్వింటాళ్లకు కుదించిందని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. దీంతో పత్తి పంట రైతులు అయోమయంలో పడ్డారు. పత్తి పంటలు తీసిన రైతులు పెట్టుబడలుకు డబ్బులు లేక దళారులకు పంటను విక్రయాలు చేయవలసి వస్తుందని అంటున్నారు. ఈ నెల 2న పెద్దేముల్ మండలంలో సుమిత కాటన్ మిల్‌తో పాటు మంగళం జిన్నింగ్ మిల్‌ను పాలకులు, అధికారులు ప్రారంభం చేశారు. నేటికి సుమిత్ర కాటన్ మిల్లు సీసీఐ తుకాలు ప్రారంభం కాగ, మంగళం జిన్నింగ్ మిల్‌లో ఇంత వరకు సీసీఐ కొనుగోలును ప్రభుత్వం ప్రారంభం చేయలేదు.ఇప్పటి వరకు కోటపల్లి వ్యవసాయ మార్కెట్ ద్వార సుమారు 464 మంది రైతుల నుండి 8,214 క్వింటాళ్ల పత్తి కొనుగోలు చేసినట్లు సంబందిత అధికారుల ద్వార తెలస్తుంది. ప్రభుత్వం మద్దతు ధరను రూ.8,110 కాగ బహిరంగా మర్కెట్‌లో రూ.6500 నుండి రూ.6800లకు ధర పలుకుతుంది. ఇది ఏ మని రైతులు ప్రశ్నించగా ఇష్టం ఉంటే విక్రయాలు చేయండి లేదా పంటను తీసుకెళ్లాలని చెప్పడంతో పత్తి రైతులు దిక్కులేక అముమకోవలసి వస్తుందని రైతులు అంటున్నారు.కురిసిన భారీ వర్షాలకు ఇప్పటికే పంటలు పాడై అప్పుల ఉబిలో కురుక పోయామని పలు గ్రామాల రైతులు అంటు న్నారు. ప్రభు త్వం సీసీఐ కొనుగోలు ఎప్పు డు తెరుస్తా రన్నది సందేహంగానే ఉందని రైతన్నలు అంటున్నారు.ఈ క్రమంలో రైతులు దళారులను ఆశ్రయించి రైతులు నష్టపోతున్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ కేంద్రాలకు పత్తి పోటెత్తున సమయంలో సెంటర్‌లను ముసి వేయడంతో భారీగ నష్ట పోవలసి వస్తుందని రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.జిల్లాలో పత్తి కొనుగోళ్ల లక్ష్యం బారెడు, సేకరణ మూరెడు అన్న చందంగా తయారైంది. కోటపల్లి, ధారూర్, మర్పల్లి ప్రాంతాలల్లో ఒక్కోక్కటి చోప్పున కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మిగిత సెంటర్‌లు ఏర్పాటు చేయకపోవడంతో ఆ మిల్లుల యజమానులు అయోమయంలో ఉన్నారు.యల్-1 సెంటర్‌లో రోజుకు సుమారు 2వేలకు పైగ పత్తి తుకాలు జరిగితే యల్-2లో తుకాలు ప్రారంభం చేయాలని ప్రభుతం ఆదేశాలు ఉండటంతో పుణ్య కాలం పోయిన తరువాత సెంటర్ లను ప్రారంభం చేస్తే ఏమి లాభం అని పత్తి మిల్లుల యజమానులు అంటున్నారు. ఇప్పటికే తీసుకోచ్చిన లేబర్ సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక వారు వెళ్లిపోతున్నారని యజమానులు అంటున్నారు. గతంలో ఎన్ని పత్తి మిల్లులు ఉన్నా, ఒకే సారి ప్రభుత్వం పత్తి తుకాలను ప్రారంభం చేసేదని, ఈ సారి యల్-1, యల్-2 పెట్టి ఇబ్బందులు తప్పడం లేదని అంటున్నారు. అన్ని సెంటర్‌లు ప్రారంభం అయితే ఎక్కడ వీలుంటే అక్కడ పత్తి విక్రయాలు చేసుకునేదని, ఒకే సెంటర్ ప్రారంభం కావడంతో విక్రయాలకు కూడ ఇబ్బందులు తప్పడం లేదని రైతులు అంటున్నారు.



**కళ తప్పిన మిల్లులు ....**

పత్తి మిల్లుల యాజమాన్యాల పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17 నుండి పత్తి విక్రయాల కొనుగోలు పక్రియ ఆగిపోయింది.పెద్దేముల్ మండలంలోని సుమిత్ర కాటన్ మిల్లుల్లో పత్తి విక్రయాలు నిలచిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. విక్రయాలను తీసుకోచ్చిన వహణ దారులు వహనాలను అక్కడనే పెట్టి ప్రభుత్వం సీసీఐ కొనుగోలు ఎప్పుడు ప్రారంభం చేసస్తుందో అంటు ఎదురు చూస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో లక్షల ఎకరాలకు పైగా పత్తి పంటలు సాగవుతున్నాయి.పెద్దేముల్ మండలంలో 70శాతం పైగా రైతులు పత్తి పంటలను సాగుచేశారని తెలస్తుంది.

**తుకాల పేరుతో దళారులు మోసం ...**
ప్రభుత్వం సీసీఐ కొనుగోలు కేంద్రాలను నిలపి వేయడంతో పత్తి దళారులకు పండుగ ఏర్పడింది. ప్రభుత్వం రూ.8110కు మద్దతు ధర ఇస్తే, దళారులు రూ.6500 నుండి రూ.7000వేలు దాటడం లేదు.

అంతేగాకుండా తుకాల పేరుతో దళారులు నట్టేట ముంచుతున్నారు. ప్రతి ఏటా తుకాల పేరుతో నష్టాల పాలవుతున్న తునికిల అధికారులు జాడ లేరని, వారు వచ్చిన నామ మాత్రంగా జరిమానాలు వేసి వదిలేస్తున్నారన్న ఆరోపనలు వినబడుతున్నాయి. గత ఏడాది తునికిల అధికారులు తుకాల పేరుతో మోసాలు చేస్తున్న దళారులకు వేల రుపాయలు జరిమానాలు వేసిన మార్పు రావడం లేదని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. క్వింటాళ్లుకు 8నుండి 10 కిలోల వరకు తుకాల పేరుతో దండుకుంటున్నారని పలు గ్రామాల రైతులు అంటున్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆశయాలతో ముందుకు సాగాలి



పటేల్ గూర్చి వేధికనుంచి మాట్లాతున్న ఈటల



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(నవంబర్,18):**
దేశ ఐక్యతను దృఢ సంకల్పంతో కాపాడిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవితం శ్రమ, నిబద్ధత, దేశభక్తికి ప్రతీక అని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సర్దార్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మై భారత్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లాలోని మల్కాజిగిరిలో నిర్వహించిన పాదయాత్రను ఆయన ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "పటేల్ వంటి మహానుభావుల చరిత్రను చదవాలి, ఆశయాలను ఆచరణలో పెట్టాలి. స్వాతంత్ర్య సమరయోధుడిగా, తొలి ఉపప్రధానిగా, సంస్థానాల విలీనంలో కీలక పాత్ర పోషించిన ఆయన సేవలు భారత ఏకతను మరింత బలపరిచాయి" అని అన్నారు. యువతరం దేశం కోసం పనిచేయాలంటే విలువలు, క్రమశిక్షణ, సేవా భావం ప్రధానమని సూచించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలలు అర్పించిన ఎంపీ, అక్కడి నుంచి సర్దార్ పటేల్ విగ్రహం వరకు పాదయాత్రలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళా బృందాలు పెద్ద సంఖ్యలో పాల్గొని సందేశాత్మకంగా నడిచారు. అనంతరం స్థానిక ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభలో కార్యక్రమ లక్ష్యాలను నిర్వాహకులు వివరించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా పట్టణ అధ్యక్షుడు డా.ఎస్.మల్లా రెడ్డి,రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్, మై భారత్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు సామల పవన్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి కమిటీ కన్వీనర్లు దాసి నాగరాజు, కూరపాటి విజయ్ కుమార్, కో కన్వీనర్లు సుధాకర్, బాల శ్రీనివాస్, సభ్యులు మహేందర్ యాదవ్, ముత్యం రెడ్డి పాల్గొన్నారు. అలాగే విశ్రాంత యువజన సమన్వయకర్త నిర్మలాదేవి గోనెల, మై భారత్ యూత్ ఆఫీసర్ టి. మైసయ్య, జిల్లా యువజన-క్రీడల అధికారి దామోదర్ రెడ్డి, కార్పొరేటర్లు శ్రవణ్ కుమార్, సునీత యాదవ్, ఎన్ఎస్ఎస్ అధికారులు విశ్వనాథ్, ప్రశాంత్, శ్రీనివాస్, ఉమాదేవి, జహీదా బేగం తదితరులు కూడా హాజరయ్యారు. విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో పాదయాత్ర విజయవంతంగా ముగిసింది.






# మత్తు పదార్థాలతో జీవితాన్ని చిత్తు చేసుకోరాదు



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పి నారాయణ రెడ్డి

**మొదటిపేజీ తరువాయి...** మత్తు పదార్థాలు వాడటం వలన గుండె జబ్బులు అన్ని అవయవాలు పాడవటానికి కారణమవుతా యని, ప్రపంచం మిమ్మల్ని ఆరోగ్యవంతులుగా చూడాలన్న మత్తుపదార్థాల జోలికి వెళ్లకూడదని ఆయన అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్న, తీసుకున్నట్టు కనిపించిన సమాచారం ఇవ్వాలన్నారు. నిషేధిత పదార్థాలను తీసుకోవడం తప్పు ,జీవితం బాగుండాలంటే కష్టపడి చదువుకోవాలని, చదువు వదిలేసి మత్తుకు అలవాటు పడితే జీవితాంతం ఇబ్బందులకు గురికావలసి వస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి చదివిస్తారని, అందువల్ల క్రమశిక్షణతో, ఓపికగా చదువుకోవాలని, మంచి పౌరులుగా ఎదగాలని, చదువుతోపాటు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ నిషా యుక్త భారత్కార్యక్రమము పై పూర్తి అవగాహనా కలిగి ఉండాలని, రాష్ట్రయువత డ్రగ్స్ రహిత రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఆరోగ్యంగా ఉండాలన్నారు. విద్యార్థులకు ఎవరైనా ఏమైనా పదార్థాలు ఇచ్చినచో తీసుకోకూడదని, ఈ విషయాన్ని వారి పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులకు మరియు ప్రధాన ఉపాధ్యాయులకు సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు. దేశ భవిష్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని, యువత చెడు అలవాట్లకు గురి కాకూడదని బానిస కావద్దని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా డ్రగ్స్ కహిత జీవన శైలిని అనుసరిస్తూ ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడ కుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలుయ చేస్తానని, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణా ప్రభుత్వ సంకల్పం లో భాగస్వామిని అవుతానని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను విడుదల చేశారు .ఈ కార్యక్రమం లో జిల్లా శిశు సంక్షేమ అధికారి కృష్ణ వేణి, కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ నరసింహారావు , సిబంది తదితరులు పాల్గొన్నారు.



# కార్తీక మాసం చివరి రోజు ఆలయంలో ప్రత్యేక పూజలు

## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామికి అన్న పూజ అలంకరణ

జల్ పల్లి, మేజర్ న్యూస్ (నవంబర్18):కార్తీక మాసం సందర్భంగా చివరి రోజు శ్రీరామ కాలనీ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి రుద్రాభిషేకం, అభిషేకాలు చేశారు. అనంతరం స్వామివారిని అన్న పూజ అలంకరణతో ఉజ్జయిని మహా కాళీ రూపంగా అలంకరణ చేశారు. స్వామివారిని దర్శించేందుకు భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని, తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆశీర్వచనం పొందారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



# ప్రజా ప్రతినిధులకు సమయం లేదా

▶▶ రాజశేఖర్ హత్య ప్రభుత్వానిదే బాధ్యత

▶▶ సిపిఎం జిల్లా కార్యద ర్శి పగడాల యాదయ్య




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 18): అగ్ర కుల ఆదిపత్యాన్ని చూపుతూ అమాయకుడైన దళితుడిని దారుణంగా హత్య చేసినా ప్రజా ప్రతినిధులు ఆ బాధిత కుటుంబాన్ని పరామర్శించకుండా చోద్యం చూస్తున్నారని, ఇంత ఘోరం జరిగినా నాయకులకు బాధితులను ఓదార్చడానికి సమయం లేదా అని సిపిఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మండి పడ్డారు. మంగళవారం షాద్‌నగర్ పట్టణ ముఖ్య కూడలిలో సిపిఎం ఆద్వర్యంలో నిర్వహించిన ఆందోళన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కడో సుదూర ప్రాంతంలో బస్సు ప్రమాదంలో సజీవదహనం అయిన ఉదంతంలో వెంటనే స్పందించిన షాద్‌నగర్ ఎమ్మెల్యే దళితుడి హత్య విషయంలో నోరు మెదపకపోవడం ఏంటని ప్రశ్నించారు. వెంటనే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బాదిత కుటుంబాన్ని పరామర్శించి వారికి భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు సరైన రీతిలో స్పందించి ఉంటే రాజశేఖర్ హత్యకు గురయ్యేవాడు కాదన్నారు. ప్రేమ వివాహం చేసుకున్న చంద్రశేఖర్, భవానిల వ్యవహారంలో షాద్‌నగర్ ప్రోహిబిషనర్ ఎస్ఐ శ్రీకాంత్‌తో పాటు మెయినాబాద్ ఎస్ఐ తదితరు రాజశేఖర్ పట్ల దురుసుగా వ్యవహరించాన్నారు. వీరిపై వెంటనే అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. పోలీస్ కమీషనర్‌తో పాటుగా జిల్లా కలెక్టర్ ఎల్లంపల్లి గ్రామంలో పర్యటించి బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పాలన్నారు. బాదిత కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగంతో పాటుగా రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్న వారికి పోలీసులు ప్రత్యేక రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపిఎం డివిజన్ కార్యదర్శి ఎన్ రాజు, నాయకులు బీసా సాయిబాబు, ఈశ్వర్ నాయక్, కొంగరి నర్సింలు,ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, పట్టణ కార్యదర్శి శివశంకర్, హర్షద్, మోహన్ కృష్ణ, కావలి రాజు, కృష్ణ, రమేశ్, శ్రీను, మైలారం జంగయ్య, కృష్ణయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## హైవే పనులను పరిశీలించిన సీఎం ముఖ్యకార్యదర్శి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి రోడ్డు పనులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు అధికారుల బృందం క్షేత్రస్థాయి పనులను మంగళవారం పరిశీలించారు. అప్పా జంక్షన్-మన్నెగూడ వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు, మొయినాబాద్, చేవెళ్ల బైపాస్ రోడ్డు పనులను ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్‌రాజు పరిశీలించి పనులు ఎలా జరుగుతున్నాయని అధికారులు చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని మేఘ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. తరుచు రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న మలుపుల వద్ద విస్తరణ పనులు వేగవంతం చేయాలని సూచించారు. వారి వెంట నేషనల్ హైవే ప్రాంతీయాధికారి శివశంకర్, మాజీ ఐఏఎస్ అధికారి సుందర్ అబ్నర్, చేవెళ్ల ఆర్డీవో కె.చంద్రకళ, చేవెళ్ల తహసీల్దార్ బి.కృష్ణయ్య, మొయినాబాద్ తహసీల్దార్ కె.గౌతమ్‌కుమార్, మిషన్ భగీరథ ఎస్ఈ చలమారెడ్డి, మేఘ కంపెనీ ప్రతినిధి సురేష్, ఎన్‌హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఆర్డీవో కార్యాలయం ఏవో రాజశేఖర్, స్థానిక గిర్దవర్లు రాజేష్, డిప్యూటీ సర్వేయర్ రత్నాకర్, మండల సర్వేయర్ జలజ తదితరులు ఉన్నారు.

## యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది అని ప్రతిజ్ఞ చేసిన అధికారులు




గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదిని నషా ముక్త్ భారత్ కుశాల్ భారత్ ఏర్పాటు చేయాలని నార్సింగ్ మున్సిపల్ అధికారులు మంగళవారం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ... నార్సింగి మున్సి పాలిటీ పరిధిలోని యువ తను మాదక ద్రవ్యాల భారీగా పడకుండా అవగా హన కార్యక్రమాలను చేప ట్టేందుకు ప్రతిజ్ఞ చేశామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నషా ముక్త్ భారత్ కుశాల్ భారత్ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు తమ కర్తవ్యం గా భావించి. యువతను డ్రగ్స్ బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్సింగ్ మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ కలిసి అర్జున అవార్డు గ్రహిత రవికాంత్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): భారత ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్‌ను రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం రాచులూరు గ్రామానికి చెందిన అర్జున అవార్డు గ్రహిత,భారత వాలీబాల్ మాజీ కెప్టెన్ వెదిరె రవి కాంత్‌రెడ్డి మర్యా పూర్వకంగా కలి సారు. హైద్రాబాద్ పర్యటనలో భాగంగా ఉప రాష్ట్రపతిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు.

# నషా ముక్తి భారత్ -మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ

▶▶ ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్

▶▶ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ

మహేశ్వరం,మేజర్‌న్యూస్(నవంబరు18): కేంద్ర ప్రభుత్వ నషా ముక్తి భారత్ అభియాన్ పిలుపు మేరకు మహేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అధ్యక్షతన విద్యార్థులు అధ్యాపకుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సంగి రమేశ్ మాట్లాడుతూ యువత డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని పేర్కొన్నారు. మన దేశంలో మాదకద్రవ్య నివారణచర్యలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థుల చేత డ్రగ్స్ నివారణ కార్యక్రమంలో భాగస్వాములను చేస్తూ డ్రగ్స్ గుర్తించినచో సంబంధిత అధికారులకు సమాచారం అందించి మన దేశంలో మాదకద్రవ్య సమస్య నివారణ కోసం మనమందరం కృషి చేయాలని సమాజంలో అందరూ ఇలాంటి సమస్యలకు విద్యార్థులు దూరంగా ఉండాలని మాదకద్రవ్య సమస్య విముక్తి కోసం అందరూ కృషి చేయాలని తమ వంతు కర్తవ్యం అని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి , అకాడమిక్ కొఆర్డినేటర్ శ్రీదేవి, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ ఫర్హత్, డాక్టర్ గోపాల్, చిన్నోజి,నరేందరెడి పాల్గొన్నారు.



## 21న కందుకూరుకు జాగృతి అధ్యక్షురాలు కవిత రాక

### నియోజకవర్గం ఇంచార్జీ అందుగుల సత్యనారాయణ వెల్లడి



కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 18): తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఈ నెల 21 న కందుకూరుకు వస్తున్నట్లు తెలంగాణ జాగృతి మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందుగుల సత్యనారాయణ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు.కందుకూరు పర్యటనలో భాగంగా ఫార్మాసిటీ రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పిస్తారని, అనంతరం కొత్తూరు రెవెన్యూలో ఏర్పాటు చేసిన జాగృతి నియోజకవర్గం కార్యాలయంను ప్రారంభిస్తారని ఆయన పేర్కొన్నారు. కందుకూరు,మహేశ్వరం మండలాల నుండి అనేక మంది నాయకులు కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరుతున్నారని సత్యనారాయణ తెలిపారు.కార్యక్రమానికి వందల మంది కార్యకర్తలను సమీకరిస్తున్నట్లు ఆయన తెలిపారు.కార్యక్రమానికి నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మత్తు పదార్థాలతో జీవితాలు నాశనం - ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం.రమేష్‌బాబు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): యువత మత్తు పదార్ధాలకు అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకోవద్దని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం.రమేష్‌బాబు అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలో మాద కద్రవ్యాల నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ.... డ్రగ్స్ యుత జీవితాన్ని శరీరకంగా, మానసికంగా నాశనం చేస్తుందని, విద్యరంగంలో, కుటుంబపరంగా దూరం చేస్తుందన్నారు. యువత మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. యువత సమాజ నిర్మాణంలో కీలకమైన శక్తి అని, భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. అనంతరం "డ్రగ్స్ నో-ఆరోగ్యానికి అవును" అనే ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో బోధన సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# నేడు కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

కందుకూరు, మేజర్‌న్యూస్(నవంబర్ 18): కళ్యాణ లక్ష్మి-షాదీముబారక్ చెక్కులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నట్లు తాహాసీల్దార్ కె.గోపాల్ మంగళవారం పత్రిక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్దిదారులకు చెక్కులను అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.లబ్దిదారులు సకాలంలో హాజరై కళ్యాణ లక్ష్మి తీసుకోవాలని కోరారు.

# ప్రజా పాలనలో...
# పత్తి రైతులకు అన్యాయం

- రైతులకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..
- పత్తి రైతుకు అండగా బిఆర్ఎస్ పార్టీ
- కపాస్ కిసాన్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్
- 7 కాదు 15 క్వింటాళ్ల వరకు కొనాలి
- పత్తి రైతుకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తాం
- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



**పూడూర్ మేజర్ న్యూస్ (నవంబర్ 18):** కపాస్ కిసాన్ యాప్‌ను రద్దు చేసి పాత పద్ధతిలోనే పత్తి కొనుగోలు చేయాలని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు పండించిన ధాన్యాన్ని ఎక్కడైనా అమ్ముకునే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి సూచించారు. మంగళ వారం మండల పరిధిలోని పూడూర్ సాయిబాబా, రాకంచెర్ల జన్నింగ్ మిల్లులను బిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి లతో కలిసి మిల్లులను పరిశీలించి రైతుల సమస్య లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..

ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితిని తొలగించి రైతు పండించిన మొత్తాన్ని కొనుగోలు చేయాలని అన్నారు.జన్నింగ్ మిల్లులు, విభజన కేటాయింపుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వీలైనంత ఎక్కువ పత్తిని కొనుగోలు చేయాలని సూచించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జిన్నింగ్ మిల్లుల సమస్యలను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని తెలిపారు.కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతు పండించిన చివరి గింజ వరకు కొన్న ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. సిసిఐ మద్దతు ధర 8000 వేలు ఉన్నప్పటికీ తేమ పేరుతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసి దళారి వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. రైతులకు సరైన సమయంలో యూరియా అందక ఇబ్బంది పడ్డారు ఇప్పుడు కొనేవాళ్ళు లేక రోడ్డున పడ్డారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల పక్షాన నిలుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉంటే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతు పండించిన ప్రతి పంటకు బోనస్ ఇస్తామని చెప్పి ఇప్పుడు మోసం చేశారని గుర్తు చేశారు.కెసిఆర్ ప్రభుత్వంలో హయాంలో రైతులకుకరెంటు,నీళ్ళు, యూరియా,రైతుబంధు,రైతు భీమా సరైన సమయంలో ఇచ్చేవారని తెలిపారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేస్తూ మరుగున పడేసే విధంగా వ్యవహరిస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రిపై అధికారులపై మండిపడ్డారు.

28 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 1లక్ష మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోలు చేశారని తెలిపారు. కాంగ్రెస్ బిజెపి ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి పత్తి రైతును ఆదుకొని న్యాయం చేయాలని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఒక్కసారైనా రైతుల కోసం మాట్లాడారా అని ప్రశ్నించారు. వెంటనే యాప్ ను తొలగించి రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం..వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,పరిగి మాజీ మహేష్ రెడ్డి మాట్లాడుతూ..కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైతుల పైన చవితి ప్రేమ చూపిస్తున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయమంటే యాప్ లా పేరుతో రైతులు పండించిన ధాన్యాన్ని తగ్గించి కొంటాం అనడం సిగు చేటని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం యూరియా పైన ఆడిన డ్రామాలు అన్ని ఇన్ని కావని కేంద్రం యూరియా పంపినమని,రాష్ట్ర ప్రభుత్వం యూరియా పంపలేదని రైతులను నట్టేట ముంచిన సంగతి రైతులకు ఇప్పటికీ వ్యాధి ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 8,9 తేదీలలో రైజింగ్ ఉత్సవాలు చేయడానికి సిద్ధమవుతుందట.ఈ ఉత్సవాలు ఎందుకో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులకు రుణమాఫీ చేయనందుకా ఉత్సవాల.? రైతు భరోసా ఎగ్గొట్టినందుకా ఉత్సవాల.? యూరియా ఇవ్వనందుకా ఉత్సవాల.?లేక ఈరోజు పత్తి కొనుగోలు చేయనందుకా.!ఉత్సవాలు అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

కాంగ్రెస్ బిజెపిలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.ఇప్పుడు ప్రభుత్వం చేయాల్సింది ఉత్సవాలు కాదు రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని అన్నారు .బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు ప్రజలకు రైతులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి,మాజీ బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ మల్లేశం,మాజీ జడ్పిటిసి మేఘమాలగుప్త, మాజీ ఏఎంసి చైర్మన్లు ఆజారుద్దీన్, సురేందర్, ప్రవీణ్ రెడ్డి,మాజీ సర్పంచులు బుచ్చన్న, వినోద్ గౌడ్, భాస్కర్ రెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, వెంకటయ్య, లక్కం సత్యనారాయణ, తాజుద్దీన్, ఆంజనేయులు, వర్కింగ్ ప్రెసిడెంట్ హరీశ్వర్ రెడ్డి,రాకంచెర్ల ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ,బీసీ సంఘం నాయకులు రామ్ గోపాల్,పాండు ముదిరాజ్, హరికృష్ణ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్, అంజిరెడ్డి, భూపాల్ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలి

- ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకాలు రాయించాలి
- టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు



రావుల్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో సభ్యత్వ నమోదులో టీఎస్ యుటీఎఫ్ నాయకులు

**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 18):** పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను పరిష్కరించాలని టీఎస్ యుటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు అన్నారు. మంగళవారం కొడంగల్ మండలంలోని ఐనన్‌పల్లి, ప్యాలమద్ది, చిన్ననందిగామ, రావుల్‌పల్లి, పెద్దనందిగామ, హస్నాబాద్, పర్సాపూర్ తదితర గ్రామాల్లోని పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్‌సీ 2024 ఉపాధ్యాయుల సర్వీసు పుస్తకాలు సంవత్సరం గడుస్తున్నా ఇప్పటి వరకు రాయలేదన్నారు. ఇంక్రిమెంట్ తీసుకున్న కూడా మండల విద్యాధికారి సర్వీసు పుస్తకాలను ప్రారంభించలేదన్నారు. అదే విధంగా కొడంగల్ మండలంలోని మారుమూల గ్రామాల్లోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని తెలిపారు. 40 నుంచి 50 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో ఒకే ఉపాధ్యాయుడితో బోధనతో ఇబ్బందులు తప్పడం లేదన్నారు. జిల్లా విద్యాధికారిణి వెంటనే స్పందించి పాఠశాలల్లో విద్యావలంటీర్‌లను నియమించాలన్నారు. అత్యవసరంగా సెలవు తీసుకోవాల్సి వస్తే ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండల విద్యాధికారి ఇలాంటి పాఠశాలల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సభ్యత్వ నమోదుకు కొడంగల్ మండలంలో మంచి స్పందన లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటీఎఫ్ మండల అధ్యక్షుడు నర్సింగ్, ప్రధాన కార్యదర్శి అశోక్‌కుమార్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎఫ్.నర్సిములు, నాయకులు అశోక్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో మేధస్సు పెరుగుతుంది

- విజయ గోపాల్
- మొబైల్‌కు దూరంగా, పుస్తకాలతో స్నేహం చేయాలి



**మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 18):** విద్యార్థులు మొబైల్ ఫోన్లలో సమయం వృథా చేసుకోకుండా నిద్రపోయే ముందు పుస్తక పఠనానికి అలవాటు చేసుకుంటే మెరుగైన ఫలితాలు పొందవచ్చని విజయ గోపాల్ సూచించారు. పుస్తకాలు మనిషికి ఉత్తమ స్నేహితులని, పఠనం చేయడం ద్వారా మేధస్సు, జ్ఞాపకశక్తి పెరుగుతాయని తెలిపారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మంగళవారం మేడ్చల్ లైబ్రరీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజయ గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుస్తకాలు చదివే అలవాటు వ్యక్తి ఆలోచనాశక్తిని పెంపొందించడంలో కీలకమని, విద్యార్థులు రోజులో కనీసం 15 నిమిషాలు అయినా పఠనానికి కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త పడాల రఘురాములు, గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి సురేష్ బాబు, మేడ్చల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల తెలుగు లెక్చరర్ దర్శన్ రావు, లైబ్రేరియన్ నాగవేణి, పాఠకులు పాల్గొన్నారు.

## యాలాల నూతన ఎంపీడీవోగా సంపత్ కుమార్ శర్మ బాధ్యతల స్వీకరణ



**యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 18)** యాలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సంపత్ కుమార్ శర్మ మంగళవారం బాధ్యతలను చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రజలకు అందేంచే సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సత్వరమే అందేలా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీవో ఆనంద్ రావు సిబ్బంది,కార్యదర్శిలు ఎంపీడీవోను కలిసి అభినందనలు తెలిపారు.

## శ్రీలంక త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు కెప్టెన్‌గా మహేష్

- దివ్యాంగ క్రీడాకారుడికి జిల్లా యంత్రాంగం అండ
- రవాణా ఖర్చులకు రూ.59,000 స్పాన్సర్‌షిప్ అందజేత



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(నవంబర్,18):** మేడ్చల్ జిల్లా లింగాపూర్ తండాకు చెందిన దివ్యాంగ క్రీడాకారుడు ధీరావత్ మహేష్ అంతర్జాతీయ క్రీడా రంగంలో ప్రతిభ చాటుతున్నాడు. దేశీయ మరియు అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని ఇప్పటివరకు 11 పతకాలు 3 బంగారు, 5 వెండి, 3 కాంస్యంసాధించిన మహేష్, రాబోయే శ్రీలంక జూనియర్ త్రోబాల్ ఛాంపియన్‌షిప్‌కు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు.

ఈ పోటీలకు వెళ్లేందుకు అవసరమైన రవాణా, పాల్గొనడానికి సంబంధించిన ఖర్చుల కోసం రూ.59,000 ఆర్థిక సహాయం కావడంతో ఆయన చేసిన వినతిని జిల్లా యువజన-క్రీడల శాఖ అధికారి జిల్లా కలెక్టరుకు సమర్పించారు. దీనిపై కలెక్టర్ స్పందించి పరిశ్రమల కేంద్రం ద్వారా స్పాన్సర్‌షిప్ చర్యలు తీసుకోవాలని సూచించారు. తదనుగుణంగా, తుర్కపల్లి-షామీర్పేట మండల పరిధిలోని నియో వాంటేజ్ టెక్నాలజీ పార్క్ మేక్ యూజ్ నాలెడ్జ్ యూనిట్ సంస్థ, ఇండియా పారా త్రోబాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేరిట రూ.59,000/- చెక్కును జారీ చేసింది.ఈ మొత్తం ఎయిర్‌ఫేర్ ఖర్చుల కోసం అదనపు కలెక్టర్ రాధికా గుప్తా చేతుల మీదుగా ధీరావత్ మహేష్‌కు అందజేయబడింది.మహేష్ అంతర్జాతీయ స్థాయిలో మరింత విజయాలు సాధించాలని జిల్లా అధికారులు ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి స్పందించాలి : న్యాయవాది దానక్క సంగమేశ్వర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 18):ఎల్లంపల్లి గ్రామానికి చెందిన దళితుడు రాజశేఖర్ హత్య విషయమై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలని షాద్‌నగ ర్‌కు చెందిన న్యాయవాది దానక్క సంగమేశ్వర్ ప్రకటనలో తెలిపారు. ఒక దళితుడిని కుల దురహంకారంతో హత్య చేస్తే ప్రభుత్వం తరపున నాయకులు చడీచప్పుడూ కాకుండా ఉండటం శోచనీయమని పేర్కొన్నారు. మరో మారు ఇలాంటి సంఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజశేఖర్ హత్య కేసులో పోలీసు శాఖలోని కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్పందించని పక్షంలో దళితులతో కలసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

## సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ

## చేవెళ్లకు చేరుకున్న బస్సు యాత్ర



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దింపాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ పిలుపునిచ్చారు. సీపీఐ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్ర మంగళవారం చేవెళ్లకు చేరుకుంది. చేవెళ్ల నియోజకవర్గ సీపీఐ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ....కార్పొరేట్ బడా పెట్టుదారుల నాయకత్వంలో పనిచేసే కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించడానికి దేశంలోని లౌకిక ప్రజాస్వామ్యిక శక్తులు ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పడి వందేళ్లు అవుతుందని, ఖమ్మం పట్టణంలో డిసెంబర్ 26న బహిరంగ సభ ఉంటుందన్నారు. సీపీఐ శ్రేణులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. నాటి నిజాం నిరంకుశత్వం పాలనకు, జాగీర్దార్లకు, జమీందార్లకు వ్యతిరేకంగా పోరాడానికి పార్టీ సీపీఐ అని ఈసందర్భంగా గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కె.రామస్వామి,పి.రామకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభులింగం, వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి సత్తిరెడ్డి, ఇన్సాబ్ జిల్లా అధ్యక్షులు మక్బుల్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు అంజయ్య, మహిళ అధ్యక్షురాలు వడ్ల మంజుల, నాయకులు సుధాకర్‌గౌడ్, శివారెడ్డి, రాజేందర్‌గౌడ్, శివ,లలిత, పెంటయ్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్‌కు తీవ్ర గాయాలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 18) ఆమనగల్లు పట్టణ సమీపంలోని ముర్తుజపల్లి గేటు వద్ద మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమనగల్లు మండలం రాంనుంతల గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ జల్లెల కొండల్ యాదవ్ తీవ్రంగా గాయపడ్డాడు. పాఠశాల విద్యార్థులను తీసుకురావడానికి ఆమనగల్లు కు బయలుదేరిన ఆటోను మార్గమధ్యంలోని ముర్తుజపల్లి గేటు వద్ద జాతీయ రహదారిపై హైదరాబాద్ నుండి అతివేగంగా వచ్చిన కారు ఢీ కొట్టినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇదే సమయంలో కారు ఢీ కొట్టిన ఆటో హైదరాబాద్ వైపు వెళ్తున్న బస్సు ను ఢీకొట్టడంతో ఆటో నుజ్జు నుజ్జు అయినట్లు వారు వివరించారు. ప్రమాదంలో గాయపడిన ఆయనను చికిత్స నిమిత్తం ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

# భక్తిశ్రద్ధలతో మహా రుద్రాభిషేకం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (నవంబర్ 18) ఆమనగల్లు పట్టణంలోని అంగడి బజార్ హనుమాన్ ఆలయం ఆవరణలో మంగళవారం పురోహితులు భక్తిశ్రద్ధలతో రుద్రాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతినెల అమావాస్య ముందు మాస శివరాత్రి సందర్భంగా ఆలయంలో వివిధ గ్రామాలకు చెందిన పురోహితులు నిర్వహించే అభిషేకం లో భాగంగా రుద్రాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘ సేవకుడు, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పాపిశెట్టి రాము పాల్గొని ఆలయంలో పూజలు చేసి పురోహితులను సన్మానించారు. అనంతరం పురోహితులకు అర్చకుడు రామకృష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం : షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ

## పోలీసు సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (నవంబరు 18): డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడమే అందరి లక్ష్యమని, సమాజంతో ప్రమాదకర మత్తు పదార్థాల నుండి యువతీ యువకులను తప్పించేందుకు ప్రతి పోలీస్ యాంటీ డ్రగ్స్ సోల్జర్‌లుగా మారాలని షాద్‌నగర్ ఏసిపి లక్ష్మినారాయణ సూచించారు. మంగళవారం షాద్‌నగర్ పోలీస స్టేషన్‌లో పట్టణ సిఐ విజయ్‌కుమార్ నేతృత్వంలో మత్తు పదార్థాల నిషేధానికి ఏసిపి లక్ష్మినారాయణ పోలీస్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది తమ విధి నిర్వహణలో మత్తు పదార్థాల వినియోగంపై చాకచక్యంగా వ్యవహరించి ఎప్పటికప్పుడు సమాచారాన్ని బాధ్యతగా ఉన్నతాధికారులకు చేరవేయాలన్నారు. డ్రగ్స్‌ని నిషేదించడం, నివారించడం ప్రధాన బాద్యతగా ఉండాలన్నారు. విద్యార్థులు , యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి వాటి నివారణకు బాద్యత గల పౌరులుగా మెలగాలన్నారు. డగ్స్ వినియోగంపై, విక్రయాలపై విద్యార్థులకు గాని యువతకు గాని ఎలాంటి సమాచారమున్నా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. అదేవిదంగా పోలీసు సిబ్బంది ప్రజలతో ఫ్రెండ్లీగా ఉండాలని, అపుడే వారి భాదలు మనకు చెప్పుకునేందుకు ప్రజలు ముందుకు వస్తారన్నారు. ప్రతి ఒక్కరు సమాజంలో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## - చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ ఎస్. వెంకటేశం అన్నారు. మాదకద్రవ్యాల నిరోధక-2025 ప్రతిజ్ఞ కార్యక్రమం మంగళవారం చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మత్తు పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలు క్రయ,విక్రయలు, రవాణ వంటి అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే అధికారులకు తెలపాలన్నారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల సమాజానికి నష్టం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వార్డు అధికారులు రాఘువేందర్, అమరేందర్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, బాల్‌రాజ్, చంద్రకాంత్, ఏఈ ప్రభాకర్, బిల్‌కలెక్టర్లు భీంరాజ్, యాదయ్య, ప్రశాంత్, రంగయ్య, నరేందర్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సన్ సిటీ జాతీయ రహదారి పై గుంతలను పూడ్చాలి అని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేసిన ఏసిఎఫ్



గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీజాపూర్ జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలి అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి వినతి పత్రాన్ని అందజేసిన ఆల్ కాలనీస్ ఫెడరేషన్ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈమధ్య కాలంలో రోడ్డు ప్రమాదాల కారణంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టిప్పు ఖాన్ బ్రిడ్జి నుండి అప్ప జంక్షన్ వరకు జాతీయ రహదారిపై అనేక గుంతలు ఏర్పడ్డాయని వాటిని తక్షణమే పూడ్చివేయించాలని మంగళవారం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రాన్ని అందజేశామని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించి . రోడ్లు భవనాల శాఖ అధికారులకు ఫోన్ ద్వారా బండ్లగూడ జాతీయ రహదారిపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేయాలని ఆదేశాలు జారీ జారీ చేశారన్నారు. దీంతో ఎమ్మెల్యేకు ఆల్ కాలనీ ఫెడరేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్ ఏ సి ఎఫ్ అధ్యక్షుడు వినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్ బాబు, సభ్యులు విజయ్ పద్మనాభం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టిన బిజిఎంసి అధికారులు




గండిపేట్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం నషా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం యువత మాదకద్రవ్యాల భారిన పడకుండా నిలువరించేందుకు. యువతలో సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఉత్తమమైన దారులు నడిపించేందుకు ప్రతిజ్ఞను చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..... సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ ఆదేశాల మేరకు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో నశా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేశామని వెల్లడించారు. యువతను మాదక ద్రవ్యాల బారిన పడకుండా వారికి అవగాహన కార్యక్రమాలు చేపట్టే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి. డి. చంద్రశేఖర్ రెడ్డి, డి ఈ యాదయ్య, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాయదారి వ్యాపారం

# మళ్లీ మొదలైంది...!

● చీకటి దందాలో చిన్నారుల వెట్టిచాకిరీ ● సహజ సంపదను కొల్లగొట్టి, కొన సాగిస్తున్న అక్రమ దందా ● విద్యుత్, కలప చౌర్యం అధికారుల పట్టింపు కరువు ● ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న వ్యాపారులు ● మామూలుగా తీసుకుంటున్న అధికారులు



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 18):** కుల్కచర్ల మండలంలో అవినీతి అక్రమ వ్యాపారం మళ్లీ మొదలైంది. అవినీతి ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. సహజ సంపదను కొల్లగొట్టి, విద్యుత్ చౌర్యానికి పాల్పడుతూ యథేచ్ఛగా దందాను కొనసాగిస్తునారు. అక్షరాలు దిద్దాల్సిన చిన్నారుల బాల్యం వెట్టిచాకిరీతో బట్టీల్లో మగ్గిపో తుంది. పట్టించుకోవాల్సిన సంబంధిత శాఖల అధికారులు మామూలు,గా వ్యవహరిస్తు న్నారు. కుల్కచర్ల మండలంలో ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్న ఇటుక బట్టీల వ్యాపారులపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజల ఆరో పి స్తున్నారు. మండల పరిధిలో కుల్కచర్ల మండల కేంద్రంతో పాటు, రాంరెడ్డి పల్లి, కాలమ్మ దేవాల యం సమీపంలో ఇటుక తయారు చేస్తూ, అక్రమ కార్యకలాపాలు రోజురోజుకూ పెరిగిపోతు న్నాయి. అనుమతులు లేకుండా విద్యుత్, నీటి కనెక్ష న్లతో వ్యాపారాలను నడిపిస్తున్నారు. బడి ఈడు పిల్లలతో కనికరంలేనివెట్టిచాకిరీ చేస్తున్నారు. ఇటుక తయారీకి అవసరమైన మట్టిని ఎలాంటి అనుమతులు పొందకుండా పెద్ద ఎత్తున తవ్వకాలు జరుపుతు న్నారు. నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో మట్టి రవాణా చేస్తున్నారు. అక్రమంగా చెట్లను నరికివేస్తూ బట్టీలకు కలపను తరలిస్తున్నారు. చదువుకోవాల్సిన చిన్నారులతో పని చేయిస్తూ శ్రమదోపిడీకి పాల్పడుతున్నారు. రక్షణ లేకుండా, పర్యవేక్షణ లేకుండా, ప్రమాదాల నడుమ చిన్నారులు పనిచేస్తుండటం చూసి స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలు ఇటుక బట్టీలకు వెళ్లే పరిస్థితి రావడం స్థానికుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తి స్తోంది. అక్రమ ఇటుక బట్టీల దందాను అధికారులు నియంత్రించలేక పోతున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ బట్టీ తయారీ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

● డిఎం ఎచ్ఓ స్వర్ణ కుమారి




అవగాహన కల్పిస్తున్న డిఎం ఎచ్ఓ స్వర్ణ కుమారి

**వికారాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 18):** నషా ముక్త్ భారత్ అభియాన్ - 2025 కార్యక్రమంలో భాగంగా వికారాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల చేత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి స్వర్ణ కుమారి మాదకద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ.... విద్యార్థులందరు కూడా ఎలాంటి చెడు అలవాట్లకు, వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి సత్ప్రవర్తన కలిగి ఉండాలని ముఖ్యంగా యుక్త వయసులో కొంతమంది మిత్రుల లేదా చెడు సహవాసం వలన ఫ్యాషన్ గా మొదలైన మద్యపాన సేవనం, పొగ త్రాగడం లేదా మత్తు పదార్థాలను సేవించడం ప్రారంభించి దానికి అలవాటు పడి వ్యసనంగా మారడం వలన విద్యలో వెనుకబడిపోవడం, మానసికంగా శారీరకంగా కృషించిపోవడం వలన వారి యొక్క భవిష్యత్తు నాశనమవడమే కాకుండా కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అవుతాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడమే కాక వాటి వినియోగం వలన కలిగే చెడు ప్రభావాల గురించి అవగాహన కలిగి ఉండాలి అని సూచించారు. కాబట్టి ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలు వినియోగించనని, మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియచేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం ఎచ్ఓ లు డాక్టర్ రవీంద్ర యాదవ్, డాక్టర్ ప్రవీణ్ కుమార్, డిప్యూటీ డెమో వి. శ్రీనివాసులు, డాక్టర్ కృప, కళాశాల ప్రిన్సిపల్ మరియు సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



## బంగారం నగదుతో హుటాయించిన మార్వాడిపై కేసు నమోదు.. : ఎస్ఐ రమేష్ కుమార్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 18)** బంగారం నగదుతో హుటాయించిన అజయ్ జ్యువెలరీ యజమాని మార్వాడి నరేందర్ చౌదరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ కుమార్ పేర్కొన్నారు. వివరాల ప్రకారం... కుల్కచర్ల మండల కేంద్రంలోని అజయ్ జ్యువెలరీ అనే దుకాణం పేరుతో నరేందర్ చౌదరి అనే యజమాని దుకాణంలో మండలంలోని కొంతమంది దగ్గర తనఖా రూపంలో బంగారం పెట్టి డబ్బులు తీసుకున్నారు. కొంతమంది చేతి బదులుగా కొంత డబ్బును అందించారు. కాగా గత నాలుగు రోజుల నుండి దుకాణం తెరవకపోవడంతో ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వస్తుంది. దీంతో మోసపోయామని గ్రహించిన కొందరు బాధితులు, బాధితులో ఒకరు జర్పుల రఘు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత..



ఆర్థిక సహాయం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 18)** నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రే భరత్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలో సైదుపల్లి సత్యమ్మ (58) అనారోగ్యంతో మృతి చెందింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియ నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపత్కాలంలో పేదవాళ్లకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి, గడ్డం వెంకటయ్య, బక్కని రాములు, కొమ్ము శ్రీనివాస్, శంకర్ నాయక్, బక్కని శ్రీను, నాగరాజ్, భీమయ్య, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## కాముని పల్లి చెరువుకు గండి..

# తప్పిన పెను ప్రమాదం



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (నవంబర్ 18)** కుల్కచర్ల మండల పరిధిలోని కాముని పల్లి చెరువుకు భారీ గండి ఏర్పడింది. దీంతో అప్రమత్తమైన స్థానికులు అధికారులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న తహసిల్దార్ మనోహర్ చక్రవర్తి, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, మండల నాయకులు స్థానిక నాయకుల ద్వారా గండిపడిన చోట తాత్కాలిక మరమ్మత్తులు చేయించి సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా నాయకులు కుమ్మరి స్వామి, పాల మైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, బాల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొమ్ము శ్రీనివాస్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.




# యువత మత్తుకు బానిస కావద్దు

## జిల్లా రెవెన్యూ అధికారి సంగీత

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : యువత మత్తుకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాషనం చేసుకోవద్దని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నషా ముక్త్ భారత్ అభియాన్ సందర్భంగా మిషన్ పరివర్తన సామూహిక ప్రతిజ్ఞ చేశారు. మాదక ద్రవ్యాలు సేవిస్తే కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు పాటు పడాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమాధికారి శ్రీలత, డీపీవో సురేష్‌మోహన్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ పద్మావతి, మెప్మా పీడి వెంకట నారాయణ, తధితరులు పాల్గొన్నారు.

బుధవారం
19 నవంబర్ 2025
సూర్య
www.suryaa.com


# ఇందిరమ్మ బిల్లు ఇప్పించండి సార్...

- నెల రోజుల నుండి తిరుగుతున్న ఎవరు పట్టించుకోవడం లేదు
- తహసీల్దార్‌తో ఇందిరమ్మ లబ్ధిదారుడు మేర



పెద్దేముల్,మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను అమలు చేస్తుంటే వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న సకాలంలో బిల్లులు ఇవ్వడం లేదన్న ఆరోపనలు వస్తున్నాయి. మంగళవారం పెద్దేముల్ మండల రుక్మాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారుడు ముద్దిని యాదప్ప మొదటి విడుతల్లో ఇందిరమ్మ ఇల్లు మంజురైంది. పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్, పంచాయతి కార్యదర్శి నరేష్‌తో పాటు గ్రామ పెద్దలు కలసి ఇందిరమ్మ నిర్మాణం కోసం ముగ్గు వేశారు. తీరా లబ్ధిదారుడు ముద్దిని యాదప్ప సుమారు రూ.3లక్షల వరకు అప్పు, సప్పు చేసి ఇందిరమ్మ ఇళ్లు బేస్మీట్ పనులు పూర్తి చేశాడు. తీరా బిల్లుల కోసం ఎదురు చేశాడు. సంబందిత అధికారులకు పిర్యాదులు చేసిన ఎవరు స్పందించలేదు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు బేస్మీట్ అయిన వెంటనే బిల్లులు వేస్తుందని అధికారులు చెప్పడంతో ఎంతో ఆశతో లబ్ధిదారుడు ఎదురు చుస్తున్నాడు. తీరా సంబందిత అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు. పలు మార్లు పెద్దేముల్ ఎంపీడీఓ రతన్‌సింగ్‌తో పాటు హౌజింగ్, పంచాయతి అధికారులకు విన్న వించిన ఎవరు పట్టించుకోక పోవడంతో మంగళవారం రుక్మాపూర్ గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడు ముదిని యాదప్ప పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్‌ను ఆశ్రయించారు. వారు తమకు తెలియదు, ఎంపీడీఓ వద్దకు వెళ్లాలని చెప్పడంతో యాదప్ప





అమోయమంకు గురయ్యాడు. అప్పు, సప్పు చేసి ఇందిరమ్మ ఇళ్లను బేస్మీట్ వరకు పూర్తి చేస్తే అటు హౌసింగ్, ఇటు మండల అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని లబ్ధిదారుడు వాపోయాడు. నెల రోజుల నుండి కార్యాలయాల చుట్ట తిరుగుతున్న తమ గోడు ఎవరు పట్టించుకోవడం లేదని, వెంటనే తమకు న్యాయం చేయాలని ఇందిరమ్మ లబ్ధిదారుడు అధికారులతో వాపోతున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం సమయంలో అధికారులు , నాయకులు, గ్రామ పెద్దలు వేసినముగ్గు ప్రకారం ఇల్లు నిర్మాణం చేసుకున్నానని లబ్ధిదారుడు అంటున్నారు. వెంటనే సంబందిత ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నాడు.

## సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురిని కలిసిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

### ముగ్గురు ప్రభుత్వపెద్దలను ముచ్చటించిన బుయ్యాని



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మంగళ వారం నాడు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్ కుమార్, మండలి చెర్మన్ గుత్తా సుకెందర్ రెడ్డిని కలిశారు. తెలంగాణ అసెంబ్లీ లో ప్రభుత్వపెద్దలను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డిని అప్యాయంగా పలుకరించారు. సీఎం రేవంత్ రెడ్డి తో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఎంతో సన్నితంగా ఉన్న విషయం తెలిసిందే.

# 20న బాలల కోసం 'బాల సభ'

- అంతర్జాతీయ పిల్లల హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న కార్యక్రమం
- పంచాయతీ కార్యదర్శులతో జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతితినిధి, మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః జిల్లాలో ప్రతి మండలంలో ఒక స్కూల్‌లో బాలల కోసం బాల సభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారము మద్గుల్ చిట్టం పల్లి డిపిఆర్‌సి సెంటర్ నందు జిల్లా పంచాయతీ అధికారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమము లో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ... పిల్లల కోసం ఒక రోజు Listening to Children"Day- BALA SABHA - On 20.11.2025 ' ఉంటుందని 20.11.2025 రోజు అంతర్జాతీయ పిల్లల హక్కుల దినోత్సవం సందర్భముగా ప్రతి మండలంలో ఒక స్కూల్‌లో బాల సభ నిర్వహించడం జరుగుతందని, అందుకోసము 20 మండల పంచాయతీ అధికారులకు, 60 పంచాయతి సెక్రటరీలకు యుఎన్ఐసిఈఎఫ్ కన్సల్టెంట్స్ ద్వారా ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణకార్యక్రమం లో అందరు అవగాహనా కలిపించుకొని మీ మీ మండలాలలో ఉండే ఒక స్కూల్‌ను ఎంపిక చేసుకొని తేది: 20-11-20 25 రోజు బాల సభ నిర్వహించి, పిల్లలకు హక్కులను వివరించి వారి యొక్క సమస్యలను తెలుసు కొని అట్టి వివరాలను సంబంధిత అధికారికి రిపోర్ట్ అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలోజిల్లా పంచాయతి అధికారి జయసుధ, యునిసెఫ్ కన్సల్టెంట్ డాక్టర్ ఫిలిప్స్, డాక్టర్ . నివేదిత , మండల పంచాయతీ అధికారులు , పంచాయతి సెక్రటరీలు పాల్గొన్నారు.

# నార్త్ అమెరికాలో కనెక్టికట్ స్టేట్ చాప్టర్ కార్యక్రమం...



మణికొండ, మేజర్ న్యూస్ (నవంబర్ 18) ః కనెక్టికట్ స్టేట్ చాప్టర్ కార్యక్రమం నార్త్ అమెరికా తెలుగు సోసైటి ఆద్వర్యంలో నిర్వహించగా అమెరికా పర్యటనలో భాగంగా మిత్ర బృందం ఆహ్వానం మేరకు మెరుగు జితెందర్ అతిధిగా పాల్గొన్నారు. నార్త్ అమెరికా తెలుగు సోసైటి వారు చేపడుతున్న అనేక కార్యక్రమాలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ రైజింగ్ 2047 ప్రోగ్రాంలో ఎన్ఆర్ఐలు కూడా ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మూసి ప్రక్షాళన, ఫ్యూచర్‌సిటి నిర్మాణంతో పాటు పెట్టుబడులకు తెలంగాణను గమ్యస్థానంగా చేస్తున్న పలు కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ ప్రసిడెంట్ శ్రీహరి మందాడి, చాప్టక్ కో ఆర్టినేటర్ శ్రీమాన్ ఉప్పనేని, నరేన్‌రెడ్డి త దితరులు పాల్గొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయం

**– కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



ఆమనగల్లు మేజర్ న్యూస్ (నవంబర్ 18) గ్రామాలలో పురాతనమైన ఆలయాల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు.ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ముర్తుజపల్లి హనుమాన్ ఆలయ పునర్ నిర్మాణానికి మెడికల్ అండ్ పబ్లిక్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కర్నాటి సాయి రెడ్డి మంగళవారం లక్ష రూపాయల విరాళాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే తో కలిసి ఆయన ఆలయాన్ని సందర్శించి గ్రామస్తుల వినతి మేరకు విరాళం అందించినట్లు వివరించారు. ఏఎంసీ చైర్ పర్సన్ యాట గీత, నాయకుల శ్రీనివాస్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వీరారెడ్డి, శేఖర్, రత్నాకర్ రెడ్డి, అల్వాల్ రెడ్డి, కొండల్ రెడ్డి,రాములు యాదవ్ పాల్గొన్నారు.

## కృత్రిమ ఇసుక ఫిల్టర్‌కు కూల్చివేసిన పోలీసులు

కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 18): కందుకూరు మండలంలోని గుమ్మడవెల్లి గ్రామములో అక్రమంగా ఎటువంటి అనుమతి లేకుండా నడుస్తున్న ఇసుక ఫిల్టర్ వద్ద ఉన్న ఇసుక లోడ్ చేస్తున్న వ్యక్తిని కందుకూర్ పోలీసులు పట్టుకున్నారు.సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన రాజు ఎటువంటి అనుమతులు లేకుండా తన భూమిలో ఇసుక ఫిల్టర్ ఏర్పాటు చేసి ఇసుకను అక్రమంగా అవసరం ఉన్న వ్యక్తులకు అమ్ముతుంటాడని తెలిపారు. మంగళవారం రాజు తన భూమి నుండి సుమారు 4 టన్నుల ఇసుకను ట్రాక్టర్ లో తరలిస్తుండగా కందుకూరు పోలీసులు పట్టుకుని అక్కడే ఉన్న ట్రాక్టర్, మోటార్ ను స్వాధీన పర్చుకుని రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపినారు.

# అన్నోజిగూడలో వైభవంగా తీజ్ ఉత్సవాలు



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) :** పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడలో బంజారా సమాజ ఆరాధ్యదైవాలు శ్రీ జగదాంబ మాత, శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ దేవస్థానంలో తీజ్ ఉత్సవాలు మంగళవారం అంగరంగ వైభవం గా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి భక్తులు, గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

బంజారా సంప్రదాయంలో పవిత్ర పండుగగా భావించే తీజ్ సందర్భంగా తెల్లవారుజాము నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహిం చగా, మధ్యాహ్నానికి గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సాంప్రదాయ దుస్తుల్లో మహిళలు, యువతీలు, బాలికలు రంగురంగుల బోనాలను అలంకరించుకొని అమ్మవారికి అర్పించేందుకు రాలీగా ఊరేగిపోవడం కన్నులపండువగా నిలిచిం ది. డోలు వాయిద్యాలు, తాళాలు, గుమ్మడికాయ బాణాలు, బంజారా జానపద గీతాలతో మొత్తం గ్రామం ఉత్సవ మూడ్‌లో తేలిపోయింది. శీతల భవాని అమ్మవారికి ఘనంగా నైవేద్యాలు సమర్పించడం, హారతి కార్యక్రమాలు, బంజారా సంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళలతో పాటు పెద్ద సంఖ్యలో యువత కూడా తీజ్ వేడుకలలో పాల్గొని తమ సంస్కృతి వైభవాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో తండా నాయకుడు నానావత్ రాంసింగ్ నాయక్, తండా కారోబార్ గుగులోత్ కిషన్ నాయక్, మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, మాజీ వైస్ ఛైర్మన్ నానావ త్ రెడ్యా నాయక్, మాజీ సర్పంచ్ లు బాలగోని చిన్న నర్సింహా గౌడ్, గాంధారీ లక్ష్మీనారాయణ, ఎస్.వై. ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు మందడి సురేందర్ రెడ్డి, బోయపల్లి సత్తిరెడ్డి, కొంతం శంకర్

### శ్రీ జగదాంబ మాతకు భక్తి శ్రద్ధలో బోనాల సమర్పణ

రెడ్డి, బద్దం జగన్ మోహన్ రెడ్డి, బోయపల్లి రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే ఆలయ కమిటీ ఛైర్మన్ గుగులోత్ గోవింద్ నాయక్, వైస్ ఛైర్మన్ విజయ్ సింగ్, ఆలయ అధ్యక్షుడు ఆంగోత్ సంతోష్ నాయక్, ప్రధాన కార్యదర్శి నానావత్ రాకేష్ నాయక్, ఉపాధ్యక్షులు విస్లావత్ రాము నాయక్, స్థానిక నాయకులు నానావత్ సీతారం నాయక్, జితేందర్ నాయక్, కె.ఎం. రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. తీజ్ ఉత్సవాలతో అన్నోజిగూడ గ్రామం పూర్తి స్థాయిలో ఉత్సవమయ వాతావరణంలో కళకళలాడింది.



# యువత డ్రగ్‌లకు దూరంగా ఉండాలి

- అదనపు కలెక్టర్ రాధికా గుప్తా
- యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగ నిర్మూలనపై అవగాహన
- ఆరోరా ఇంజనీరింగ్ కళాశాలో నశా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(నవంబర్,18):** యువతను మాదకద్రవ్యాల ప్రమాదాల నుంచి దూరంగా ఉంచి, బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దడం సమాజం యొక్క ప్రధాన కర్తవ్యమని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా పేర్కొన్నారు. నశా ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా మంగళవారం రోజు పర్వతపూర్ గ్రామం, మేడిపల్లి మండలంలోని ఆరోరా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రత్యేక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ,.. "డ్రగ్స్ యువత శక్తిని దెబ్బతీసే ప్రమాదకర అలవాటు. ఒక్కసారి వ్యసనం పెరిగితే కుటుంబం, చదువు, భవిష్యత్తు అన్నీ ప్రమాదంలో పడతాయి. విద్యార్థులు చెడు అలవాట్లను నిరాకరించేందుకు ధైర్యం, విజ్ఞానం కలిగి ఉండాలి" అన్నారు. డ్రగ్-ఫ్రీ తెలంగాణ లక్ష్యంగా ప్రతి ఇంటి నుంచీ అవగాహన మొదలుకావాలని ఆమె సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్, ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుంచి డాక్టర్ చంద్రకల, మహిళ శిశు-దివ్యాంగ, సీనియర్ శాఖ సిబ్బంది, రాచకొండ పోలీసు అధికారుల బృందం, డోవ్ ప్రాజెక్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అధికారులు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక నష్టం, చట్టపరమైన చర్యలు, సామాజిక పరిణామాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులందరూ మాదకద్రవ్యాలను పూర్తిగా నిరాకరించే ప్రతిజ్ఞ చేశారు,అనంతరం అదనపు కలెక్టర్ అధికారులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 600 మంది విద్యార్థులు, 200 మంది అధ్యాపకులు పాల్గొని అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బీవీజీ ఫౌండేషన్ బాలాజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్

యాలాల్ మేజర్ న్యూస్: (నవంబర్ 18) మండలం పగిడిపల్లి గ్రామానికి చెందిన నడిమింటి అరుణమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో అరుణ నిరుపేద కుటుంబం కావడంతో విషయం గ్రామ పెద్దలు శ్రీను,నర్సింలు ద్వారా తెలుసుకున్న తాండూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండూర్ బాలాజీ నర్సింగ్ హోమ్ అధినేత బీవీజీ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డప్పు నర్సింలు,శ్రీను సాయిలు రాము,వెంకట్, లక్ష్మప్ప, చిన్న సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## ట్రాఫిక్ నిబంధనలపై స్పెషల్ డ్రైవ్

- ట్రాఫిక్ కు ఆటంకాలు కలిగిస్తే చర్యలు
- తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య వెల్లడి



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః తాండూరు పట్టణంలో ట్రాఫిక్‌కు ఆటంకాలు కలిగిస్తే చట్ట రీత్యా తగిన చర్యలు తీసుకుంటాం అని తాండూరు డీఎస్పీ నర్సింగ్ యాదయ్య పేర్కొన్నారు తాండూరు పట్టణంలో మంగళవారం నాడు మున్సిపల్ అధికారులతో కలిసి ట్రాఫిక్ నిబంధనలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు వ్యాపారస్థులు, ప్రజలు రోడ్లపై వ్యాపారాలు చేస్తూ రాకపోకలకు ఇబ్బందులు కలిగించ వద్దు అని ఆయన అన్నారు రోడ్ల పై పెట్టి అడ్డ దిద్దంగా వ్యాపారాలు చేస్తే చర్యలు తప్పవు అని పేర్కొన్నారు ప్రజలు, వ్యాపారస్థులు పోలీస్ లకు సహకరించాలి అని డీఎస్పీ యాదయ్య కోరారు ఈ కార్యక్రమం లో టౌన్ సీఐ సంతోష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ యాదగిరి. పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాండూరులో ధూమ్ ధామ్‌గా జరిగిన సదర్ ఉత్సవ సమ్మేళనం

- పెద్ద సంఖ్యలో పాల్గొన్న యాదవ సంఘం శ్రేణులు



తాండూరు మేజర్ న్యూస్ (నవంబర్ 18)ః తాండూరు పట్టణంలో మంగళవారం సాయంత్రం సదర్ ఉత్సవ సమ్మేళనం ధూమ్ ధామ్ గా సాగింది యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది తాండూరు పట్టణంలో మొట్ట మొదటి సరిగా దున్నపోతుల పండుగ ఐన సదర్ సమ్మేళనంను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత కుంటలో గలఅమ్మ వారి దేవాలయం నుండి బయలు దేరి టౌన్ లోని ప్రధాన ప్రాంతాల నుండి సమ్మేళనంను సాగించారు. ఈ కార్యక్రమం లో టౌన్ తో పాటు నియోజకవర్గం లోని యాదవ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గృహ జ్యోతికి అర్హత ఉంటే విద్యుత్ బిల్లు చెల్లించే అవసరం లేదు

- గృహ జ్యోతికి అర్హత లేనివారు కచ్చితంగా విద్యుత్ బిల్లు చెల్లించకపోతే.. కరెంట్ కనెక్షన్ కట్
- యాలాల & దౌలాపూర్ ఇన్చార్జి విద్యుత్ ఏఈ రఘువీర్



**యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 18)** గృహజ్యోతి పథకం సంబంధించి తెలంగాణ ప్రభుత్వం గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు కరెంట్ వినియోగించుకునే తెల్ల రేషన్ కార్డు వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రఘువీర్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో అన్ని అర్హతలు ఉన్నప్పటికీ కూడా ఇంకా ఎవరికైనా జీరో బిల్లు కాకుండా బిల్లు కట్టమని కరెంట్ బిల్లు వచ్చినట్లయితే, అటువంటివారు సర్వీసులు చాలాకాలంగా అడుగుతున్న బకాయిలు కట్టడం లేదు దానికోసమని విద్యుత్ కనెక్షన్ తొలగించవలసి వస్తుంది బిల్లులు చెల్లించని వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ కనెక్షన్ కట్ చేయబడునని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు వెంటనే తమ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.

# ఘనముగా కార్తీకమాస దీపోత్సవము - శివ నామంతో మారుమోగిన శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయము



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : శంషాబాద్ మున్సిపాలిటీ కాపుగడ్డలో కొలువైన శ్రీ.నాగ లింగేశ్వర స్వామి దేవాలయంలో చివరి కార్తీక సోమవారం సందర్భముగా పెద్దలు గౌరవనీయులు కే. చక్రధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనముగా పార్థివలింగాభిషేకం మరియు దీపోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్తీక మాస దీపోత్సవ కార్యక్రమంలో వేలాదిగా భక్తులు పాల్గొని ప్రతి ఒక్కరు కార్తీకదీపం వెలిగించి మహా శివుని కృపను పొందినారు. దేవాలయం మొత్తం ఓం నమశ్శివాయ, శివ నామముతో మారుమోగిపోయినది. శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయములో ఇదే విధముగా ప్రతి సంవత్సరము కార్తీక మాసం దీపోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలు, మరియు అల్పాహారం వితరణ కార్యక్రమాలు చేసిన చక్రధర్ రెడ్డి భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా దేవాలయములో భక్తులకు ఏ విధమైన ఆటంకాలు కలగకుండా ప్రత్యేక సదుపాయాలు కల్పించినందుకు కమిటీ సభ్యులు, వాలంటీర్ లకు, మరియు మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## లార్డ్స్ ఒలింపియాడ్ విద్యార్థుల మెరిసిన ప్రతిభ

**-"రాష్ట్ర స్థాయి 'దస్తూరి' పోటీలలో ర్యాంకులు" -"చక్కని చేతి రాతతో అందర్నీ ఆకర్షించిన విద్యార్థులు" -"దస్తూరి పోటీల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించిన యజమాన్యం"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 18):బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ రాఘవేందర్ నగర్ కాలనీలోనున్న లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన "దస్తూరి" ఆంగ్ల చేతిరాత పోటీల్లో తమ ప్రతిభను ప్రతిష్టాత్మకంగా చాటారు. కాలిగ్రఫీ సంస్థ నిర్వహించిన ఈ ప్రావీణ్య పరీక్షల్లో లార్డ్స్ ఒలింపియాడ్‌కు చెందిన పలువురు విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలను సాధించి పాఠశాలకు ఘనతను తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా లార్డ్స్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..ఆంగ్ల భాష ప్రపంచవ్యాప్తంగా ఉపయోగించే గ్లోబల్ భాష, ఈ భాషలో పిల్లలు గట్టి పట్టు సాధించేందుకు లార్డ్స్‌లో సమగ్ర శిక్షణ సాధిస్తున్నామన్నారు. విద్యార్థులు తమ చక్కని చేతిరాతతో, ప్రతిభతో అందరినీ ఆకట్టుకోవాలని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని ఆశీర్వదిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్ పాల్గొన్నారు. లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి విజేతలకు సర్టిఫికేట్లను అందించి మనస్ఫూర్తిగా అభినందించారు.

## సంచలన హత్య కేసు విచారణలో కీలక పురోగతి



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 18):మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో హత్య కేసు (క్రైమ్ నెంబర్ 81/2025,యు /ఎస్ 103(1) అండ్ 238 అండ్ 85 ఆర్/ డబ్ల్యూ 3(5) అఫ్ బి ఎన్ ఎస్.. ఎస్ సి నెంబర్ 539/2025) విచారణలో మంగళవారం నాడు కీలక పరిణామం చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా గౌరవ వీ. అదనపు జిల్లా జడ్జి మాధవి కృష్ణ ఎల్ డబ్ల్యూ%-%1, ఎల్ డబ్ల్యూ %-%2 లను కోర్టులో విచారించారు. ఈ కేసులో బాధితుల తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రఘు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాధితుల తరపున వాదనలు వినిపిస్తున్నారనీ తెలిపారు. రాచకొండ పోలీసు కమిషనర్ ప్రత్యేక పర్యవేక్షణలో విచారణ కొనసాగుతుంది. కోర్టుకు డీసీపీ ఎల్ బీ నగర్ అనురాధ, ఏసీపీ వనస్థలిపురం పి. కాశిరెడ్డి, ఆర్ సి కే లీగల్ అడ్వైజర్ చంద్రశేఖర్, ఇన్వెస్టిగేటింగ్ ఆఫీసర్ నాగరాజు ( ఎస్ హెచ్ ఓ డబ్ల్యూ పిఎస్ సరూర్నగర్) లు హాజరై విచారణ పురోగతిని సమీక్షించారనీ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ శంకర్ నాయక్ వెల్లడించారు.

## చౌదరి గూడెం మండల లో ఊపందుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు

**ముఖ్యమంత్రిరేవంత్ రెడ్ డి. ఎమ్మెల్యే శంకరన్న ప్రజా ప్రభుత్వం లో జోరుగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు**



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( నవంబరు: 17): చౌదరి గూడెం మండల ము లో సొం తింటి కళ నెరవే రుతుం దని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చలి వెంద్రము పల్లి రాజు తెలిపారు. ఆయన మాట్లాడుతూ గుబ్బం పల్లి, జిల్లేడు గ్రామాలలో అన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పెద్ద ఎత్తున స్లాబులు, త్వరలోనే ఇందిరమ్మ ఇళ్ల ప్రవేశాలు జరుగుతాయని ఆయన తెలిపారు. సోమవరంనాడు జిల్లేడు గ్రామములో, గుబ్బం పల్లి గ్రామాలలో స్లాబ్ ల కు పుజ లు చేసినట్టు రాజు తెలిపారు. ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లేడు మసుల సత్యయ్యా, ఈ. ఏల్లేశ్వర్, బాలయ్య, శశిధర్, మ్యాకల యాదయ్య. జంగయ్య, కిష్టయ్య, బాల్ చంద్రయ్య, యాదయ్య. గుబ్బం పల్లి ఎం. నర్సింలు, భైరంపల్లి మల్లయ్య, కావాలి బుచ్చయ్య, ఆంజనేయులు, రామ కృష్ణ, నిలాయ్య, రాములు, తదితరులు పాల్గొన్నారు

## కొండపురం శ్రీశైలంకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 18): యాచారం మండలం పరిధి లోని నందివనపర్తి గ్రామానికి చెందిన బీసీ వర్గ నాయకుడుగా, మండల రాజకీయాల్లో తను నమ్ముకున్న పార్టీ కోసం చురుకైన పాత్ర పోషిస్తూ మంచి కార్యకర్తగా గుర్తింపు తెచ్చుకుని, తోటి కార్యకర్తల అభిమానాన్ని సంపాదించుకున్న కొండాపురం శ్రీశైలం పుట్టినరోజును మండల ప్రజలు పలువరు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా బీసీ నాయకులు, మండల రాజకీయ నాయకులు, కార్యకర్తలు,నందివనపర్తి గ్రామ యువకులు పలువురు శ్రీశైలంను శాలువాతో సత్కరించి, కేక్ కట్ చేయించి, పుష్పగుచ్చాలతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నందివనపర్తి యువత మాట్లాడుతూ... కష్ట పడి పని చేస్తే సక్సెస్ సాధించడం సుగుమమని శ్రీశైలంను చూసి నేర్చుకోవాలన్నారు. చిన్న తనంలోనే రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ నమ్ముకున్న పార్టీకోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తూ మంచి కార్యకర్త గా గుర్తింపు తెచ్చుకున్న శ్రీశైలం, మున్ముందు రాజకీయాల్లో ఎదగాలని, ఉన్నత పదవులు అనుభవించాలని, ప్రజలకు నాయకుడై కార్యకర్తగా పని చేయాలని అన్నారు. ఈ సందర్బంగా తనకు ప్రత్యక్షంగా, సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి శ్రీశైలం కృతజ్ఞతలు తెలిపారు.

## రాళ్లగూడలో మాకు వైన్ షాపులు ఒద్దూ...

**మాజీ వేస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్, మాజీ కౌన్సిలర్స్ మేకల వెంకటేష్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (నవంబర్ 18) : శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని రాళ్లగూడ బ్రిడ్జ్ కూడలిలో నూతనంగా వైన్ షాపు ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. అందుకు రాళ్లగూడలోని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. రాళ్లగూడ మాజీ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ఆద్వర్యంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. బారీగా ట్రాఫిక్ మొరాయించి ప్రయాణికులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు కల్పించుకుని ట్రాఫిక్ సరిచేసి మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు స్పందించి నూతన నిర్మిత షాపుకి నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా బండి గోపాల్ యాదవ్ మేకల వెంకటేష్ లు మాట్లాడుతూ... రాళ్లగూడలో వైన్ షాప్ పెట్టకుండా ఎంతైనా తెగించి పోరాడుతూనే ఉంటామని అన్నారు.

## రోడ్డుకు అడ్డుగా వచ్చిన కుక్కను ఢీ కొట్టిన బైక్, ఓ వ్యక్తి దుర్మరణం

యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 18): మండల పరిధిలోని గడ్డమల్లయ్య గూడ- రంగాపూర్ రోడ్డు మార్గంలో వీధి కుక్క అకస్మాత్తుగా రోడ్డుపైకి రావడంతో మోటార్ సైకిల్ లో పని ముగించుకొని ఇంటికి వెళ్తున్న అజీజ్ (39) కుక్కను ఢీ కొని అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మొహమ్మద్ అజీజ్ (39) ఇబ్రహీంపట్నం మండలం మంగళ్ పల్లి లోని రైస్ మిల్ లో డ్రైవర్ గా పని చేస్తూ, మంచాల మండలం, చిదేడు గ్రామంలో నివాసం ఉంటున్నాడు. మిల్ లో పని ముగించుకొని తన స్పెండర్ బైక్( %ూ08జూ%2485)లో చిదేడ్ గ్రామం వెళుతుండగా మార్గ మధ్యలో సుమారు రాత్రి 12:30 గంటల సమయంలో గడ్డ మల్లయ్య గూడ గ్రామం దాటుతుండగా అకస్మాత్తుగా ఓ వీధి కుక్క రోడ్డుకి అడ్డంగా రావడంతో అజీజ్ కుక్కను ఢీ కొట్టి కింద పడిపోవడంతో, తలకు బలమైన గాయమై తీవ్ర రక్తస్రావం కావడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు సంఘటనా స్థలంలో ఉన్న గుర్తు తెలియని వ్యక్తి అంబులెన్స్ కు ఫోన్ చేయడంతో సంఘటన స్థలానికి చేరుకున్న వైద్యులు నిర్ధారించారని తెలిపారు. విషయాన్ని కుటుంబ సభ్యులకు సమాచారం అందించినట్లు తెలిపారు. మరణించిన అజీజ్ (39) సొంత గ్రామం చౌదరిపల్లి, యాచారం మండలం , అత్తగారు గ్రామమైన చిదేడ్ లో నివాసం ఉంటున్నట్లు అజీజ్ సోదరడు ఫెరోజ్ తెలిపారు. ఫెరోజ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

## మాల్ లో తత్వ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం




యాచారం, మేజర్ న్యూస్ (నవంబర్ 18): యాచారం మండల కేంద్రం మాల్ గ్రామపంచాయతీ పరిధి సమీపంలో ఉన్న తత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా తత్వ హాస్పిటల్ ఎం డి ప్రణీత్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత పేదలకు ఉచిత వైద్యం అందజేయడమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు, తాము నిర్వహిస్తున్న శిబిరాన్ని ప్రజలు వినియోగించుకోవాలని, ఉచిత మెడిసిన్ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచిత వైద్య శిబిరంలో ఎక్కువ మంది పేద ప్రజలు చికిత్స ఉపయోగించుకోవాలన్న సదుద్దేశంతో ఉచిత శిబిరాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా 100 మందికి పైగా రోగులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. తత్వ హాస్పిటల్ ఆధ్వర్యంలో మున్ముందు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని, పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో డాక్టర్ దినేష్,సుమలత, నిరన్ తో పాటు, ఎంఓడి వినోద్ మోహన్,విజయ్ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు

కందుకూరు, మేజర్ న్యూస్ (నవంబర్ 18): అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కందుకూరు పోలీసులు పట్టుకున్నారు. సీఐ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం పేదలకు అందాల్సిన ప్రజాపంపిణీ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తునారని వచ్చిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు కొత్తగూడ గ్రామ శివారులో వాహనాలు తనిఖీలు చేపట్టగా అనుమానస్పదంగా వెళ్తున్న మహేంద్ర వాహనాన్ని ఆపి పోలీసులు తనిఖీ చేశారు. అట్టి వాహనంలో 4 క్వింటాళ్ల బియ్యం సుమారు 12 సంచుల్లో తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనంతో పాటు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని విచారించామని సిఐ తెలిపారు. బొమ్మలరామారం కండ్లకుంట తండాకు చెందిన తేజావత్ నవీన్ ఎలాంటి అనుమతులు లేకుండా రేషన్ బియ్యాన్ని నేదునూరు గ్రామ పరిసరాల్లో కొనుగులు చేసి మహేశ్వరంలో విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడని ఇట్టి విషయమై కేసు నమోదు చేసుకుని వాహనాన్ని, బియ్యాన్ని స్వాధీనం చేసుకుని సివిల్ సప్లయి గోదాంకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా షైన్ ఎన్జీవో 10వ వార్షికోత్సవ వేడుకలు






తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( నవంబర్ 18 ) : మహిళా సాధికారత కోసం షైన్ స్వచ్ఛంద సంస్థ పనిచేస్తోందని సింపని నేషనల్ హెడ్ రాజా కిషోర్, తుర్కయంజాల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్ కొనియాడారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి, రాగన్నగూడలో షైన్ ఎన్జీవో సంస్థ 10వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సాధికారత, కమ్యూనిటీ అభివృద్ధి, విద్య, ఆరోగ్య రంగాల్లో షైన్ ఎన్జీవో సంస్థ గత పదేళ్లుగా చేసిన సేవలను, సాధించిన విజయాలను సంస్థ వ్యవస్థాపకులు, కార్యదర్శి పరమేశ్వరి వివరించారు. అనంతరం వివిధ ప్రాజెక్టుల ద్వారా లబ్ధి పొందిన 200 మంది మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని, సంస్థ తమ జీవితాల్లో తీసుకొచ్చిన సానుకూల మార్పులను పంచుకున్నారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ముఖ్య అతిథులు మాట్లాడుతూ షైన్ సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసించారు. మహిళను, యువతను శక్తివంతంగా మార్చేందుకు చేస్తున్న కృషిని అభినందించారు.

# మత్తు కాదు.. మా మార్గం భవిష్యత్తే!

### "డ్రగ్స్ రహిత మేడ్చల్‌కు... విద్యార్థుల ప్రతిజ్ఞ"

మేడ్చల్, మేజర్ న్యూస్ (నవంబర్, 18):

మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో డ్రగ్స్, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయింపు కార్యక్రమం నిర్వహించారు. యువతలో పెరుగుతున్న మాదకద్రవ్య దుర్వినియోగాన్ని నిరోధించేందుకు మేడ్చల్ మున్సిపల్ సిబ్బంది ముందుకొచ్చి, విద్యార్థులకు మత్తు ప్రమాదాలపై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి. అరుంధతి మాట్లాడుతూ,.. మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను ఎవరూ నివారించలేరని, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ద్వారానే భవిష్యత్తు రక్షించబడుతుందని విద్యార్థులకు స్పష్టం చేశారు. యువతను లక్ష్యంగా చేసుకొని మత్తు పదార్థాలు విస్తరిస్తున్న ఈ కాలంలో, వాటికి అలవాటు పడ్డవారిలో ఆరోగ్యం, జీవితం రెండూ నాశనం అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

"డ్రగ్స్ వినియోగం పెరిగితే సమాజంలో నేరాల సంఖ్య కూడా పెరుగుతుంది. మత్తులో మనస్సు కోల్పోయి తప్పుదారి పట్టే అవకాశాలు ఎక్కువ" అని అరుంధతి పేర్కొన్నారు. బాధ్యతతో వ్యవహరించి, మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని ఆమె విద్యార్థులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి, ఆర్ఓ సాయి మాధురి, ఆర్ఐ రాజాబాబు, వాటర్ వర్క్స్ ఆఫీసర్ వికాస్ తదితరులు పాల్గొన్నారు.







# రాజీవ్ కాలనీలో షాపుకు వెళ్లి ఇంటికి వచ్చేలోపు ఇంట్లో చోరీ..!

- బంగారం, వెండి ఆభరణాల చోరీ
- ఇంట్లో చోరీ ఘటన,దర్యాప్తు చేపట్టిన యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి





యాలాల మేజర్ న్యూస్:(నవంబర్ 18)
రాజీవ్ కాలనీలో ఇంటికి తాళం షాపుకు వెళ్లిన ఓ మహిళ ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. అరగంటలోనే ఇంట్లో ఉన్న బంగారం,వెండి అభరణాలు చోరీ ఈ సంఘటన మంగళవారం యాలాల పోలీస్టేషన్ పరిధి,తాండూరు పట్టణం రాజీవ్ కాలనీలో జరిగింది.ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి రాజీవ్ కాలనీ చెందిన పోతుల బుజ్జమ్మ మాతా శిశు ఆసుపత్రి వద్ద షాపు నిర్వహిస్తోంది. మంగళవారం ఉదయం 10-30గంటల ప్రాంతంలో ఇంటికి తాళం వేసి షాపు వద్దకు వెళ్లింది.

తిరిగి 11 గంటలకు వచ్చే సరికి ఇంటి తాళం విరగొట్టినట్లు కనిపించింది.ఇంట్లోకి వెళ్లి చూడగా బిరువాలో ఉన్న 3 తులాల బంగారు ఆభరణాలు కమ్మలు,బ్రాస్ లెట్,నాను, రింగులతో పాటు 50 తులాల వెండిని దోచుకెళ్లినట్లు తెలిపారు,వెంటనే యాలాల పోలీస్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేసింది.ఈ మేరకు ఎస్ఐ విఠల్ రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.క్లూస్ టీంను రప్పించి విచారణ చేపట్టారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపారు.

# హైదరాబాద్ దస్త్కార్ బజార్ ప్రారంభం : భారత హస్తకళల మహోత్సవం

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్:
నగరంలోని కళాభిమానులకు మరో ప్రత్యేక ఆకర్షణగా దస్త్కార్ 5వ హైదరాబాద్ హ్యాండ్స్ అండ్ కల్చర్ ఫెస్టివల్ అమీర్‌పేట్‌లో ఘనంగా ప్రారంభమైంది. నవంబర్ 26 నుంచి డిసెంబర్ 2, 2025 వరకు కొనసాగనున్న ఈ బజార్ ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందు బాటులో ఉం టుంది. సంద ర్శకులకు ఉచిత ప్రవేశం, ఉచిత పార్కిం గ్సౌకర్యాలు కల్పించడం ప్రత్యేకత.సంప్రదింపు: ౦91-9599834800 నాలుగు దశాబ్దాలుగా భారతీయ చేతిపనుల వారసత్వాన్ని ఆధునిక ప్రపంచానికి చేరవేస్తూ వస్తున్న దస్త్%ఎ%కర్ దూరంగా, మానవ కష్టంతో తయారైన హస్తకళల వైభవాన్ని ప్రజలకు పరిచయం చేస్తోంది.

"చేతితో చేసిన ప్రతి ఉత్పత్తి ఒక కథ" అనేది సంస్థ ప్రధాన భావం.

**ఈ బజార్‌లో ప్రత్యేక ఆకర్షణలు:**

మాస్టర్క్రాఫ్ట్స్‌మెన్ రూపొందించిన చేనేత వస్త్రాలు, సహజ రంగులు, ఖుర్జా కుండలు, తోలు పాదరక్షలు, హస్తకళా ఆభరణాలు, ఎంబ్రాయిడరీ ఉత్పత్తులు, సాంప్రదాయ & ప్రాంతీయ జానపద కళలు, సహజ ఫైబర్ ఉత్పత్తులు, ఇంకా ఎన్నో ప్రత్యేక హస్తకళ సృష్టులు. సాంప్రదాయం, కళ, సంస్కృతుల సమ్మేళనంగా నిలుస్తున్న ఈ దస్త్కార్ బజార్, కళాభిమానులు, సేకరణకారులు తప్పక సందర్శించాల్సిన ప్రధాన ప్రదేశంగా నిలిచింది. వేదిక: కమ్మ సంఘం హాల్, అమీర్‌పేట్ రోడ్, నాగార్జున నగర్ కాలనీ, యెల్లా రెడ్డి గూడ,తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా కృష్ణం రాజు



**కొడంగల్, మేజర్ న్యూస్ (నవంబరు 18):** కొడంగల్ పట్టణానికి చెందిన యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి యం.కృష్ణంరాజు తమిళనాడు ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ చిబ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణం రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తమిళనాడు ఇంచార్జ్‌గా బాధ్యతలు అప్పగించడంతో జాతీయ అధ్యక్షుడు ఉదయ్ చిబ్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# హనుమాన్ దేవాలయం ధ్వజస్తంభం బొడ్రాయి మొదటి వార్షికోత్సవాలు

- యాలాల మండల కేంద్రంలో మూడు రోజులు భజన కార్యక్రమలు





**యాలాల మేజర్ న్యూస్ (నవంబర్ 18)** :మండల కేంద్రంలో శ్రీహనుమాన్ దేవాలయ ధ్వజ స్థంభం బొడ్రాయి మొదటి వార్షికోత్సవం బుధవారం నుండి మూడురోజుల పాటు ఘనంగా జరుగుతాయని హనుమాన్ దేవాలయం కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజు బుధవారం గణపతి పూజ,నవగ్రహ పూజ,రెండవ రోజు అభిషేకం పూజ, మూడవ రోజు శుక్రవారం బొడ్రాయికి అభిషేకం పూజలు అనంతరం మహాప్రసాదం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో గ్రామస్థులు అందరూ పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని అందరూ పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరినారు.

# దుద్యాల మండలం నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న పి.శ్రీశైలం

### దుద్యాల నూతన ఎస్సైగా పి. శ్రీశైలం




బొంరాస్ పేట్, దుద్యాల మేజర్ న్యూస్, దుద్యాల నూతన ఎస్సైగా పి. శ్రీశైలం మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న యాదగిరి వికారాబాద్ వీఆర్ కు బదిలీ అయ్యారు.తాండూర్ టౌన్ ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న శ్రీశైలం ఇక్కడికి బదిలీపై వచ్చారు. పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై శ్రీశైలం మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన ఎరుకలి ముచ్చయ్యకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరుచేసిన 4లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మంగళవారం టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత సూధిని కొండల్‌రెడ్డి, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబీకులకు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమానికి వినూత్న పథకాలు అమలుచేస్తూ ప్రజల ఆదరాభిమానాలు చురగొంటున్నట్లు తెలిపారు. ఆపద కాలంలో ఉన్న పేదలు అత్యవసర సమయంలో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆధునిక వైద్యం పొందితే వారికి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఖర్చులు మంజూరుచేస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాడ్గుల మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్యగౌడ్, మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, కాంగ్రెస్ సీనియర్ నేతలు కోదండ వెంకట్‌రెడ్డి, ముత్యపురెడ్డి, బాలయ్యగుప్త, మసున విష్ణునేత, అన్నెపాక బజారు, బావండ్లపల్లి నర్సింహ్మ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ బడంగ్‌పేట్‌లో 'నషా ముక్త్ భారత్' ప్రతిజ్ఞ

**"డ్రగ్ రహిత సమాజ నిర్మాణానికి విద్యార్థుల సంకల్పం"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 18): బడంగ్ పేట్ కార్పొరేషన్ పరిధిలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ లో నషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఎక్కువ సంఖ్యలో పాల్గొని డ్రగ్‌ల నిర్మూలనపై అవగాహనతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. చి. ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... యువత డ్రగ్‌లకు దూరంగా ఉండి, సమాజాన్ని మత్తుమందుల ప్రమాదాల నుండి దూరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు.డ్రగ్ అభ్యూస్ కోఆర్డినేటర్ డా. రాజ్‌కుమార్ మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, యువతలో వాటి నివారణకు అవసరమైన అవగాహనపై వివరించారు. ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్లు డా. ఎన్. జ్యోతి, డా. చి. వెంకట్‌రెడ్డి వాలంటీర్లతో కలిసి ప్రతిజ్ఞ చేయించి, కళాశాల మరియు సమాజంలో డ్రగ్ వ్యతిరేక ఉద్యమాన్ని బలపరచాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ బడంగ్‌పేట్ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, డ్రగ్ రహిత జీవన విధానాన్ని ప్రచారం చేయడానికి సంకల్పబద్ధంగా ముందుకు వచ్చారు.

# ఆర్ ఎన్ ఆర్ కాలనీ సమస్యలపై స్పందించిన బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి

**"రహదారులు%-%డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలకు హామీ"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 18):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో ఉన్న ఆర్ ఎన్ ఆర్ కాలనీ వాసులు, తమ కాలనీలో నెలకొన్న రోడ్లు%-%డ్రైనేజీ సమస్యలను వివరించేందుకు బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కాలనీ అత్యంత దయనీయ పరిస్థితుల్లో ఉందని వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.

సమస్యలను విన్న వెంటనే ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి స్పందించి వ్యక్తిగతంగా కాలనీని పర్యటించారు. రహదారులు ధ్వంసమై ఉండటం, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతినడం వంటి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.అనంతరం, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కే ఎల్ ఆర్ , మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, సంబంధిత మున్సిపల్ కమిషనర్ అధికారులతో మాట్లాడి, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. రోడ్లు మరియు డ్రైనేజీ పనులను అత్యవసరంగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్శనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎదుల్ల ప్రతాప్ రెడ్డి, రామ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎస్. నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఆర్ ఎన్ ఆర్ కాలనీ వాసులు సమస్యలను వెంటనే పట్టించుకుని చర్యలు ప్రారంభించినందుకు రాఘవేంద్ర రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# పాత పద్ధతిలోనే పత్తి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

- అకాల వర్షాలతో చేతికొచ్చిన పత్తిపంటలు నష్టపోయి రైతులు ఆందోళన చెందుతున్నారు
- కపాస్ యాప్, సిసిఐ నిబంధనలను ఎత్తివేసి పాత పద్ధతిలోనే పత్తి కొనుగోలు చేయాలి : మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): అకాల వర్షాలతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయిన పత్తిరైతులను కేంద్రప్రభుత్వం ఆదుకోవాలని మాడ్గుల మాజీ ఎంపిటిసి సభ్యులు, కె.పి డెవలపర్స్ అధినేత కొత్త పాండుగౌడ్ కోరారు. లక్షల రూపాయలు పెట్టుబడులతో సాగుచేసిన పంటలు దెబ్బతిని ఆందోళనలో ఉన్న రైతాంగాన్ని అదపాదడపా చేతికొచ్చిన కొద్దిపాటి పత్తిని విక్రయించుకోవడానికి ఈ యేడాది కేంద్ర ప్రభుత్వం కపాస్ యాప్‌ను తెచ్చి ఎకరాకు 7 క్వింటాళ్ళ పత్తి మాత్రమే విక్రయానికి అవకాశం కల్పించడంతో పత్తిరైతులు మరింత కుంగిపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండలం నర్సాయపల్లిలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి మాజీ ఎంపిటిసి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ యేడాది కపాస్ యాప్‌ను అమలులోకి తెచ్చి నిరక్షరాస్యులైన రైతాంగాన్ని మరింత గందరగోళంలోకి నెట్టిందన్నారు. ఈ యాప్‌ను వినియోగించడానికి చాలమంది రైతుల వద్ద స్మార్ట్ ఫోన్ లు లేకపోగా మరికొంతమంది రైతులు ఈ యాప్ గురించి తెలియక మొన్నటివరకు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోలేక తమ పత్తి పంటను ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరలకే విక్రయించుకుంటున్నారని పాండుగౌడ్ విచారం వ్యక్తం చేశారు. ఆరుగాలం అనేక కష్టనష్టాలకోర్చి ఈ యేడాది పంటలు సాగుచేసిన రైతులకు అకాల వర్షాలు తీవ్రనష్టాన్ని కలిగించగా .. చేతికొచ్చిన కొద్దిపాటిపత్తిని తీయడానికి సైతం కూలీల కొరతతో పాటు కపాస్ యాప్, సిసిఐ ద్వారా ఎకరాకు 7క్వింటాళ్ళ పత్తికి మాత్రమే అవకాశం కల్పించడంతో కేంద్రం అన్నదాతలను ఆందోళన గురిచేస్తున్నట్లు పాండుగౌడ్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే స్పందించి ఈనెల 17 నుండి సిసిఐ ద్వారా నిలిచిపోయిన పత్తి కొనుగోళ్ళను పునరుద్ధరించి పాత పద్ధతిలోనే కొనుగోళ్ళు కొనసాగించేలా చర్యలు చేపట్టి పత్తి రైతులను ఆదుకోవాలని పాండుగౌడ్ డిమాండ్ చేశారు.

## బాల్యవివాహ నిర్మూలనపై అవగాహన సదస్సు

**"బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 18):మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బేటీ బచావో %-% బేటీ పడావో పేరిట బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. నాదర్గుల్ అంగన్వాడి సెంటర్ సూపర్వైజర్ జ్ఞానకుమారి ఆధ్వర్యంలో ఈ సదస్సు చేపట్టారు.

ఈ కార్యక్రమానికి మీర్ పేట్ సెక్టార్ ఎస్సై నితీష్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు సంగీత, అరుణ, కవిత, స్వప్నతో పాటు ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ సదస్సులో కాలేజీ ప్రిన్సిపాల్ రామకృష్ణ విద్యార్థులకు బాల్యవివాహాల దుష్పరిణామాలు, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చక్కటి అవగాహన ఉపన్యాసం ఇచ్చారు. విద్యార్థుల్లో చైతన్యం పెంచే లక్ష్యంతో ప్రేరణాత్మక సందేశాలు అందించారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం క్విజ్ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ, అధ్యాపకులు, ప్రత్యేక అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. స్థానికంగా బాలికల రక్షణ, విద్య ప్రాధాన్యత, బాల్యవివాహాల నిర్మూలనపై నిర్వహించిన ఈ అవగాహన సదస్సు ప్రశంసనీయమైందని పలువురు కొనియాడారు.

## మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మూడు ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**"కమిషనర్ ఎ. నాగమణి చేతుల మీదుగా కొత్త గృహాల ప్రారంభం"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (నవంబర్ 18): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక సంక్షేమ పథకం ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో భాగంగా నిర్మించిన మూడు కొత్త ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం మంగళవారం నిర్వహించబడింది. అనంతరం మున్సిపల్ కమిషనర్ ఎ. నాగమణి చేతుల మీదగా ప్రారంభించారు. లబ్ధిదారుల కుటుంబాలు తమ కొత్త ఇళ్లలో అడుగుపెట్టగా, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ విభాగం ఏ ఈ, వార్డ్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.సంక్షేమ ప్రభుత్వంగా ప్రజలకు సురక్షిత గృహాలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మరిన్ని పనులు వేగవంతం అవుతున్నాయని అధికారులు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు జర్పుల రాధాకృష్ణ ట్రస్ట్ చైర్మన్ ఆర్థిక సహాయం

కడ్తాల్, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): కడ్తాల్ మండలంలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మంగళవారం కడ్తాల్ మాజీ జడ్పిటిసి, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ పరామర్శించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కొండ్రిగానిబోర్డు తాండ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లిగుండు తాండకు చెందిన సభావట్ పీప్లి, మక్త మాదారం గ్రామపంచాయతీకి చెందిన ఎం.డి జహీరా బేగం కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున రెండు కుటుంబాలకు 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని తమ ట్రస్ట్ ద్వారా అందించారు. అనంతరం బీసీ మండల అధ్యక్షుడు పిప్పల వెంకటేష్ తండ్రి సోమవారం సాయంత్రం మృతిచెందిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంలతో కలిసి మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, ఆమన్‌గల్ బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు పొనుగోటి అర్జున్ రావులు వెంకటేష్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ముదివెంటి సులోచన సాయిలు, లాల్‌కోట భారతమ్మ నరసింహ్మగౌడ్, మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, ప్రియా రమేష్ మాజీ ఉపసర్పంచ్ శ్రీను నాయక్, శారదపొండు నాయక్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు కృష్ణయ్య, మహేష్, జలీల్, రాములు నాయక్, సత్యనారాయణ, రాజు, గణేష్ ,వెంకటేష్ , సక్రు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ దస్కార్ బజార్ ప్రారంభం

జుబ్లీహిల్స్, మేజర్ న్యూస్: నగరంలోని కళాభిమానులకు మరో ప్రత్యేక ఆకర్షణగా దస్కార్ 5వ హైదరాబాద్ హ్యాండ్స్ అండ్ కల్చర్ ఫెస్టివల్ అమీర్‌పేట్‌లో ఘనంగా ప్రారంభమైంది. నవంబర్ 26 నుంచి డిసెంబర్ 2, 2025 వరకు కొనసాగనున్న ఈ బజార్ ప్రతిరోజూ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రజలకు అందు బాటులో ఉం టుంది. సంద ర్శకులకు ఉచిత ప్రవేశం, ఉచిత పార్కిం గ్సౌకర్యాలు కల్పించడం ప్రత్యేకత.సంప్రదింపు: 091-9599834800 నాలుగు దశాబ్దాలుగా భారతీయ చేతిపనుల వారసత్వాన్ని ఆధునిక ప్రపంచానికి చేరవేస్తూ వస్తున్న దస్త్%ఎ%కర్ దూరంగా, మానవ కష్టంతో తయారైన హస్తకళల వైభవాన్ని ప్రజలకు పరిచయం చేస్తోంది. "చేతితో చేసిన ప్రతి ఉత్పత్తి ఒక కథ" అనేది సంస్థ ప్రధాన భావం. ఈ బజార్‌లో ప్రత్యేక ఆకర్షణలు: మాస్టర్‌క్రాఫ్ట్స్‌మెన్ రూపొందించిన చేనేత వస్త్రాలు, సహజ రంగులు, ఖుర్జా కుండలు, తోలు పాదరక్షలు, హస్తకళా ఆభరణాలు, ఎంబ్రాయిడరీ ఉత్పత్తులు, సాంప్రదాయ %ద% ప్రాంతీయ జానపద కళలు, సహజ ఫైబర్ ఉత్పత్తులు, ఇంకా ఎన్నో ప్రత్యేక హస్తకళ సృష్టులు. సాంప్రదాయం, కళ, సంస్కృతుల సమ్మేళనంగా నిలుస్తున్న ఈ దస్కార్ బజార్, కళాభిమానులు, సేకరణకారులు తప్పక సందర్శించాల్సిన ప్రధాన ప్రదేశంగా నిలిచింది.

# బిల్లులు రాక లబోదిబోమంటున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

**▶▶ అవురుపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కొరకు లబ్ధిదారులు పడిగాపులు ▶▶ సంబంధిత అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేని వైనం ▶▶ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి ప్రత్యేక చొరవచూపి లబ్దిదారులకు బిల్లులు అందేలా చూడాలని : అవురుపల్లి మాజీ సర్పంచ్ బాలమోని అలివేలు హరిమోహన్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ వెంకటయ్యగౌడ్‌లు**



స్లాబ్ లెవెల్‌కు చేరిన ఇందిరమ్మ ఇంటి బిల్లు కొరకు వేచివున్న లబ్ధిదారు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): దేవుడు కరుణించినా.. పూజారీ కనికరించలేదన్నట్లుగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఇండ్లులేని నిరుపేదలకు 5లక్షల రూపాయల నిధులతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తుండగా మాడ్గుల మండలం అవురుపల్లిలో మాత్రం అధికారుల ఉదాసీనతనో లేక లబ్ధిదారుల దురదృష్టమో కాని ఈ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణం చేసుకున్న పలువురు నిరుపేదలు స్లాబ్ లెవెల్ ఇంటి నిర్మాణం చేసినా బిల్లులు అందక లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళితే మాడ్గుల మండలం అవురుపల్లి గ్రామానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో 14 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందులో 13మంది లబ్ధిదారులు తమ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించగా బాలమోని విజయలక్ష్మి, షేక్ సల్మా, కాసోజు సరస్వతితో పాటు పలువురు లబ్ధిదారులకు బేస్‌మెంట్ బిల్లు లక్ష రూపాయలు మినహా ఇప్పటివరకు మిగతా బిల్లు అందడం లేదని గ్రామ మాజీ సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ బాలమోని వెంకటయ్యగౌడ్‌లు తెలిపారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకంతో ఉన్న మట్టిమిద్దెలు, కట్టె కప్పు ఇండ్లను కూల్చివేసుకొని బయటివ్యక్తుల వద్ద అప్పులు తెచ్చి ఇంటి నిర్మాణం చేపట్టినప్పటికి ఒక్కో లబ్ధిదారుకు కేవలం బేస్‌మెంట్ బిల్లు మాత్రం మంజూరు కాగా మిగతా బిల్లుల గురించి పడిగాపుల్లో ఉన్నట్లు వారు పేర్కొన్నారు.ఇంటి నిర్మాణం స్లాబ్ లెవెల్‌కు చేరినా బిల్లులు అందకపోవడంపై హౌజింగ్ ఏఈ, ఎంపిడిఓ మొదలు కంప్యూటర్ ఆపరేటర్ వరకు నెలన్నర రోజులుగా పలుమార్లు తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని, సమస్య పరిష్కారం కొరకు ఏఈపై ఎంపిడిఓ, ఎంపిడిఓపై ఏఇ చెబుతూ దాటవేస్తున్నట్లు వారు వివరించారు. ఈ విషయమై మాడ్గుల హౌజింగ్ ఏఈ పృధ్వీరాజ్‌ను మేజర్‌న్యూస్ ఫోన్‌ద్వారా వివరణ కోరగా లబ్ధిదారుల జీరో బ్యాంకు ఖాతా తో పాటు బ్యాంకు ఖాతాల ఈకేవైసి మూలంగా లబ్దిదారుల బిల్లులు ఆలస్యమైఉండవచ్చుని, బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అవురుపల్లి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పెండింగ్ బిల్లుల విషయమై పరిశీలించనున్నట్లు తెలిపారు.

## కాంగ్రెస్ ప్రజాప్రభుత్వాన్ని అబాసు పాలు చేయవద్దు

**బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, మాజీ సర్పంచ్ అవురుపల్లి**



ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 2023 అసెంబ్లి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామి మేరకు ఇండ్లులేని నిరుపేదలందరికి 5లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేస్తుంటే సంబంధిత అధికారులు, సిబ్బంది ఉదాసీనత మూలంగా ఇందిరమ్మ పథకంపై పేదల్లో నమ్మకం సన్నగిల్లి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అబాసు పాలయ్యేఅవకాశం ఉంది. అవురుపల్లిలో చాలమంది లబ్దిదారులు ఇందిరమ్మ పథకంలో ఇండ్లు నిర్మించుకొని బిల్లుల కొరకు ఎదురుచూస్తున్నారు. అధికారులు లబ్ధిదారులకు వెంటనే బిల్లులు మంజూరుచేసేలా చర్యలు చేపట్టాలి.

## ఇందిరమ్మ లబ్దిదారులకు బిల్లులు మంజూరుచేయాలి

**బాలమోని వెంకటయ్యగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్, అవురుపల్లి**



అవురుపల్లి గ్రామపంచాయతిలో 13మంది లబ్దిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి నిర్మాణం స్లాబ్ దశకు చేరినప్పటికి కొందరికి కేవలం బేస్‌మెంట్ బిల్లు మాత్రమే మంజూరైంది. పెండింగ్ బిల్లు గురించి ఎంపిడిఓను అడిగితే హౌజింగ్ అధికారులను కలువాలని చెబుతుండగా హౌజింగ్ అధికారులను కలిసి మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని చెబుతున్నారే తప్ప నెల 20 రోజులు నుండి లబ్దిదారులకు మాత్రం పెండింగ్ బిల్లులు అందడం లేదు. కొందరు లబ్దిదారులు మండల పరిషత్ కార్యాలయంలో అధికారులను కలిస్తే డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు నిరుపేద లబ్ధిదారులు వాపోతున్నారు. అధికారులు వెంటనే లబ్దిదారులకు బిల్లులు చెల్లించని పక్షంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి ద్వారా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిల దృష్టికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సమస్యలను తీసుకెళ్తాం.

# రోడ్డు ప్రమాదంలో గాయపడి... చికిత్స పొందుతూ మాజీ ఎంపిటీసీ మృతి





కొందుర్గు, మేజర్‌న్యూస్(నవంబర్ 18): రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మాజీ ఎంపిటీసీ కలాల్ మాసయ్య గౌడ్ మంగళవారం మృతి చెందినట్లు స్థానిక ఎస్సై ఎల్ రవీందర్ నాయక్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు... మండల పరిధిలోని వెంకిర్యాలకు చెందిన మాజీ ఎంపిటీసీ కలాల్ మాసయ్య గౌడ్ సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఆగిర్యాల శివారులో తాను కౌలుకు తీసుకొన్న పొలం నుంచి వెంకిర్యాల రోడ్డుపైకి వస్తుండగా, కొల్లూరు నుంచి వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో మాసయ్య గౌడ్‌కు గాయాలు కాగా, చికిత్స నిమిత్తం శంషాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మాసయ్య గౌడ్ మంగళవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. మృతుని అన్న కుమారుడు ఆనంద్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులను షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి, కొత్తూర్ మాజీ జడ్పీటీసీ సభ్యులు ఎం శ్యాంసుందర్ రెడ్డి, కొందుర్గు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ యువ నాయకులు వై మురళీ కృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డిలు పరమార్శించారు.

# బాల్య వివాహాలను అరికట్టాలి : ఎస్సై రవీందర్ నాయక్





కొందుర్గు, మేజర్‌న్యూస్ (నవంబర్ 18): బాల్య వివాహాలను అరికట్టాలని కొందుర్గు మండల ఎస్సై ఎల్ రవీందర్ నాయక్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో, టిజిఎస్ డబ్ల్యుఆర్ కళాశాల లో, కేజీబీవి పాఠశాల, కళాశాలలో నాశ ముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని, నార్కోటిక్స్ డ్రగ్స్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ (డ్రగ్స్ వ్యతిరేకత)పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ 18 సంవత్సరాలలోపు బాలికలకు, 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహాలను చేయడం చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాల వల్ల అనేక అనార్థాలు జరుగుతాయని, చిన్న వయస్సులో బాల్య వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా ఎదగరని, అందువల్ల బాల్య వివాహాలను చేయవద్దని తెలిపారు. బాల్య వివాహాలు చేయించిన తల్లిదండ్రులు, సంరక్షకులు, బంధువులు, పెళ్లి పెద్దలు, పూజారులు, పాస్టర్లు, ఖాజీలతో పాటు పెండ్లికి సహకరించే బ్యాండ్ మేళం వారు, వీడియో గ్రాఫర్లు, కళ్యాణ మండపం ఇచ్చినవారు, వడ్డించేవారందరూ శిక్షార్హులు అవుతారని, బాల్య వివాహాలు చేయించిన వారికి రెండు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయలు జరిమాన విధించడం జరుగుతుందని ఎస్సై వివరించారు. అలాగే డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంఈవో గాయత్రిదేవి, ఐసీడిఎస్ సూపర్‌వైజర్లు జ్యోత్స్న, గీత, పద్మ, శివరాణి తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హైవే పనులను పరిశీలించిన సీఎం ముఖ్య కార్యదర్శి

**- రోడ్డు విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మేఘా కంపెనీ ప్రతినిధులకు ఆదేశం - రోడ్డు మలుపుల వద్ద విస్తరణ పనులు వేగవంతం..**



మొయినాబాద్, చేవెళ్ల, మేజర్ న్యూస్ నవంబర్ 18 ) : రోడ్డు విస్తరణ పనులలో ఎటువంటి జాప్యం జరగకూడదని యుద్ధ ప్రాతిపదికన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న రోడ్డు మూలమలుపుల వద్ద రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని సీఎం ముఖ్య కార్యదర్శి ఐఏఎస్ శ్రీనివాస్ రాజు మేఘ కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు అప్ప జంక్షన్ నుండి మన్నెగూడ వరకు నేషనల్ హైవే పనులను సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాస్ రాజు ఐఏఎస్ అధికార బృందం ఆర్డీవో చంద్రకళ తాసిల్దార్ గౌతమ్ కుమార్ లతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఏవైనా అడ్డంకులు వస్తే అధికారులను సంప్రదించి శరవేగంగా రోడ్డు పనులు పూర్తిచేసి రోడ్డును ప్రజలకు అందుబాటులోకి తేవాలని రోడ్డు కాంట్రాక్ట్ కంపెనీ మేఘ కంపెనీ ప్రతినిధులకు ఆయన





ఆదేశించారు ప్రస్తుతం ఉన్న రోడ్డుకు మలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకొని రోడ్డు విస్తరణ పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే ప్రాంతీయ అధికారి( %=శీ%) శివశంకర్ మాజీ ఐఏఎస్ అధికారి సుందర్ అబ్నర్ తాసిల్దార్ కృష్ణయ్యలతో పాటు మిషన్ భగీరథ ఎస్సీ చెల్లమ్మ రెడ్డి మేఘ కంపెనీ ప్రతినిధి సురేష్ ఎన్ హెచ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్థానిక గిరిధవాలు రాజేష్ డిప్యూటీ సర్వేయర్ రత్నాకర్ మండల్ సర్వేయర్ జరజ తదితరులు పాల్గొన్నారు.